ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

THURSDAY 11TH DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 251 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 11 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 251 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఇండిగో సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత

**కేరళ సిపిఎం ఎంపి రహీమ్ విమర్శలు**

న్యూఢిల్లీ,డిసెంబర్10 ఇండిగో సంక్షోభానికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యతని సిపిఐ(ఎం) ఎంపి ఎ.ఎ.రహీమ్ పేర్కొన్నారు.నియంత్రణ లేని ప్రయివేటీకరణ మరియు నిబంధనల సడలింపుల ప్రత్యక్ష పలితమే ఈ సంక్షోభమని అన్నారు. ఇది భారతదేశ విమానయాన రంగాన్ని ద్విధాధిపత్యంగా మార్చిందని అన్నారు. విమానయాన సంస్థకు అనుగుణంగా ÷÷-లట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్స్ (ఎఫ్‌డిటిఎల్) నిబంధనలను నీరుగార్చవద్దని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



## గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

- పేరెన్నికగన్న కంపెనీలతో పలు ఒప్పందాలు
- ముందస్తు కార్యక్రమాలతోనే రాహుల్, ఖర్గేలు రాలేదు
- త్వరలోనే పార్టీ పదవుల భర్తీని పూర్తి చేస్తాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్


హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరం న్యూస్)

గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభుత్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు ఫిక్స్ కావడంతో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ,రాహుల్ గాంధీ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రాలేకపోయారని

➢ మిగతా 2వ పేజిలో..

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

- ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం
- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నామే ఓట్ల లెక్కింపు...ఫలితం ప్రకటన
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని



హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది.

తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల పక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు

➢ మిగతా 2వ పేజిలో..

## సిఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

**రెండేళ్లలో రూ.1,685.79 కోట్ల సహాయం అందజేత**

హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరం న్యూస్)

తెలంగాణలో ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎప్పుడూ లేని స్థాయిలో వైద్య సహాయం అందింది. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 డిసెంబర్ 6 వరకు మొత్తం 3,76,373 మంది లబ్దిదారులకు రూ.1,685.79 కోట్ల సహాయం అందజేశారు. గతంలో 2014 నుంచి 2024 వరకు సంవత్సరానికి సగటున రూ.450 కోట్లు మాత్రమే సహాయ నిధి ద్వారా పంపిణీ కాగా, ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో సగటున సంవత్సరానికి రూ.850 కోట్ల మేర నిధులు వెచ్చించడం గమనార్హం.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలకు రెండు విధాలుగా వైద్య సహాయం అందుతోంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం ముందుగానే

➢ మిగతా 2వ పేజిలో..



## ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

- కాలుష్య నివారణ లక్ష్యంగా కృషి
- బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,డిసెంబర్10 తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా

➢ మిగతా 2వ పేజిలో..

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

- వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం
- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు...గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని
- ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం



హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరం న్యూస్)

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు. గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం

## ఫ్రస్టేషన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

- అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా..
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్,డిసెంబరు10 (అక్షరం న్యూస్)

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు- మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూల్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య,

## రాహుల్ గాంధీ జర్మనీ పర్యటన

- బిజెపి విమర్శలపై ప్రియాంక ఎద్దేవా
- మోడీ సగం పనిదినాలు విదేశాల్లోనే అంటూ విమర్శలు

న్యూఢిల్లీ,డిసెంబర్10 (అక్షరం న్యూస్)

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంటు శీతాకాల సమావేశాలు జరగుతుండగా.. రాహుల్ విదేశీ పర్యటనపై బిజెపి నేతలు తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. రాహుల్ ఈజ్ ఎల్ఓపి అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ పేరుతో కామెంట్లు చేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ స్పందించారు. దేశ ప్రధాని మోడీ సగం పనిదినాలు దేశం బయటే గడుపుతున్నారని బిజెపి నేతలకు కౌంటర్ ఇచ్చారు.డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రాహుల్ గాంధీ జర్మనీలో

## ఎన్టీఎ ఎంపిలకు నేడు మోడీ విందు

**ఉభయ సభల్లో వ్యూహంపై చర్చించే అవకాశం**

న్యూఢిల్లీ,డిసెంబర్10 ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎన్డీయే భాగస్వామ్య పార్టీల ఎంపీలకు తన నివాసంలో ప్రత్యేక విందు ఇవ్వనున్నారు. గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఈ విందు సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున ఉభయసభల్లో పరస్పర సహకారం, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వ యాన్ని పటిష్టం చేయడంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తోంది.

# ఫ్రస్టేషన్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం

➢ మొదటి పేజి తరువాయి

వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరఫున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు.ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగింది... ఏం జరగలేదన్నది జనం బాట కార్యక్రమం ద్వారా తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. తాము చేయగలిగేవి చేస్తామని... మిగిలిన సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. మంచిని మంచి, చెడును చెడు అనే అంటామని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ప్రతిపక్షం పట్టించుకోవటం లేదని... పాలక పక్షం అసలే పట్టించుకుంట లేదని.. అందుకే జాగృతి జనం గళమై పనిచేస్తోందని కవిత పేర్కొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

➢ మొదటి పేజి తరువాయి

తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు.తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్ఎస్‌కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత – బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ కూడా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవాహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు. నెహ్రూ వల్లే దేశం వెనకబడిందని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లాలంటే బయపడ్డారని ఎద్దేవా చేశారు. 1965లో ఇందిరాగాంధీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చారని... 60 సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ట్స్ కాలేజీకి వెళ్లడం చరిత్రగా నిలిచిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# సిఎం సహాయనిధి పంపిణీలో కొత్త రికార్డు

➢ మొదటి పేజి తరువాయి

ఖర్చు భరించే లెటర్ ఆఫ్ క్రెడిట్ విధానం ద్వారా 27,421 మంది లబ్ధిదారులకు రూ.533.69 కోట్ల సహాయం అందింది. నిమ్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి, ప్రభుత్వ ఈఎన్‌టీ ఆసుపత్రి వంటి వైద్య కేంద్రాల్లో ఈ సహాయం నేరుగా చికిత్స ఖర్చులకు ఉపయోగపడింది. మరోవైపు ప్రైవేటు లేదా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారు ఖర్చులు చెల్లించిన అనంతరం తిరిగి పొందే రీయింబర్స్‌మెంట్ విధానం ద్వారా 3,48,952 మందికి రూ.1,152.10 కోట్లు అందజేశారు. ప్రజలు ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన వైద్యం పొందేలా ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా నిమ్స్‌లో ఎక్కువగా లెటర్ ఆఫ్ క్రెడిట్ కేసులు మంజూరవడం ద్వారా పేదలకు అత్యాధునిక చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఈ మొత్తం ప్రక్రియలో దళారీల పాత్ర లేకుండా దరఖాస్తులను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో స్వీకరిస్తున్నారు. ఆధార్ ధృవీకరణ తర్వాత లబ్దిదారుడి పేరు, బ్యాంక్ ఖాతా వివరాలతో చెక్కులు జారీ చేస్తుండటంతో పారదర్శకత మరింత పెరిగింది.తెలంగాణ రాష్ట్ర నివాసితులు, సాధారణంగా సంవత్సరానికి రూ.1.60 లక్షల లోపు కుటుంబ ఆదాయం ఉన్నవారు ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్హులు. ప్రజాప్రతినిధుల సిఫారసుతో అధికారిక అఫీఈ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా పనిచేస్తున్న ఈ సహాయ నిధి, అనారోగ్యం కారణంగా ఆర్థికంగా కుంగిపోయే కుటుంబాలకు పెద్ద భరోసాగా మారింది. గతంతో పోలిస్తే నాలుగింతల స్థాయిలో నిధులు వెచ్చించడం ద్వారా ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం కోసం ఎంత కీలకమో ఈ గణాంకాలే స్పష్టంగా చూపిస్తున్నాయి.

# రాహుల్ గాంధీ జర్మనీ పర్యటన

➢ మొదటి పేజి తరువాయి

భారతీయులతో భేటీకానున్నారు. ఈ పర్యటనలో ఆయన జర్మనీ మంత్రుల్ని కూడా కలవనున్నారు. రాహుల్ ఈజ్ ఎల్‌వోపీ అంటే లీడర్ ఆఫ్ పర్యటన్ అని బీజేపీ పేర్కొన్నది. విదేశీ నాయకుడు తన నచ్చిన అంశాన్ని చేస్తున్నారని, విదేశీ టూరుకు వెళ్తున్నారని, శీతాకాల పార్లమెంట్ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీ వరకు ఉన్నాయని, కానీ రాహుల్ గాంధీ మాత్రం డిసెంబర్ 15 నుంచి 20 వరకు జర్మనీకి వెళ్తున్నట్లు బిజెపి ప్రతినిధి షెహజాద్ పూనావాలా తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల సమయంలోనూ రాహుల్ విదేశాల్లో ఉన్నారని, జంగిల్ సఫారీ చేసినట్లు ఆరోపించారు.ఈాహుల్ గాంధీ పర్యటనపై అనేక విమర్శలు వస్తున్న సమయంలో.. ప్రియాంకా గాంధీ స్పందించారు. దేశం బయటే తన సగం దినాలను ప్రధాని మోదీ గడిపేస్తున్నారని, మరి ప్రతిపక్ష నేతపై ఎందుకు ప్రశ్నలు వేస్తున్నారని ప్రియాంకా కౌంటర్ ఇచ్చారు. జర్మనీ టూరులో రాహుల్ గాంధీతో, కాంగ్రెస్ సీనియర్ నేత శ్యామ్ పిట్రోడా కూడా వెళ్తున్నారని బల్వీందర్ సింగ్ తెలిపారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు నేటికి వాయిదా

న్యూఢిల్లీ,డిసెంబర్10 తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సుప్రీంకోర్టులో గురువారానికి వాయిదా పడింది. ఈ సందర్భంగా, కేసు దర్యాప్తునకు సంబంధించి కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ధర్మాసనానికి ఒక ముఖ్య విషయాన్ని తెలియజేశారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు దర్యాప్తు సంస్థతో ఏమాత్రం సహకరించడం లేదని, దర్యాప్తు సంస్థతో ఆయన ఆటలాడుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, కీలకమైన రుజువులను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ప్రభాకర్ రావు తన ఐక్లౌడ్‌లోని డేటాను డిలీట్ చేశారని కూడా న్యాయస్థానానికి వెల్లడించారు. అయితే, ప్రభాకర్ రావు తరఫు సీనియర్ న్యాయవాది ఆ రోజు అందుబాటులో లేకపోవడంతో, ధర్మాసనం ఈ కేసు తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. ఈ కీలక కేసులో విచారణ రేపు కూడా కొనసాగనుంది.

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

➢ మొదటి పేజి తరువాయి

ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల పక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో అబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ-పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్డ్స ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

# ఉస్మానియా వర్సిటీకి మహర్దశ




➢ మొదటి పేజి తరువాయి

సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు. గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడుతున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు.

విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

# ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు

➢ మొదటి పేజి తరువాయి

పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో 810 ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో జంట నగరాల పరిధిలో 300కు పైగా బస్సులు తిరుగుతున్నాయి.జనవరి చివరి నాటికి మరో 175 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక 'పీఎం ఈ-డ్రైవ్' పథకం కింద అతి త్వరలో ఏకంగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పక్రియ దశలవారీగా ఒకటి లేదా రెండు సంవత్సరాలలో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ రవాణా వ్యవస్థను ఈవీ బస్సుల ద్వారా ముందుకు తీసుకువెళ్లి, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలను విస్తరించడంలో భాగంగా త్వరలో 373 కొత్త ప్రాంతాలకు బస్ కనెక్టివిటీని అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్టేషన్ కింద వరంగల్, ఖమ్మం, నల్గొండ వంటి చుట్టుపక్కల జిల్లాల నుండి హైదరాబాద్‌కు ఈవీ బస్సులను ప్రారంభం చేసినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బస్సుల విస్తరణ జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆర్టీసీ వ్యవస్థ లాభాల బాట పట్టిందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ కార్మికులకు భరోసా ఇస్తూ, వారి సమస్యలన్నీ అతి త్వరలో పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి రెండేళ్లు పూర్తి చేసుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, శ్రామిక్, ఇతర సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని.. వారందరికీ అభినందనలు చెప్పారు. ఇప్పటికీ 251 కోట్ల మంది మహిళలు.. రూ.8,500 కోట్ల విలువైన ప్రయాణాలు చేశారన్నారు. హాస్పిటల్స్, దేవాలయాలు, ఉద్యోగులు, బంధువుల ఇంటికి, స్కూళ్లకు రాకపోకలు సాగించారన్నారు. దేవాదాయ శాఖ ఆదాయం మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిందన్నారు. రెండేళ్లలో ప్రస్తుతమున్న 40శాతం బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని.. ఆర్టీసీలో కొత్త రక్తం వస్తుందన్నారు. కొత్తగా డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్స్ వస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానుల చేసిందన్నారు. ఢిల్లీలో నివాస యోగ్యం లేకుండా కాలుష్యం ఉన్న పరిస్థితి ఉందని.. ఇక్కడ అలాంటి పరిస్థితి రాకుండా రవాణా శాఖ ఈవీ పాలసీ, స్క్రాప్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత దృష్టిలో పెట్టుకుందన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక అంశాలు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రయాణికులకు సౌకర్యంగా ఈవీ బస్సులు సమ్మక్క సారలమ్మ జాతర, శ్రీశైలం, యాదాద్రికి రాకపోకలు సాగిస్తాయన్నారు. ప్రత్యేక బస్సులు బస్సులు, నూతన బస్ డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్లను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...సర్పంచ్ అభ్యర్థి అశోక్ పటేల్

మద్నూర్ /డిసెంబర్ 10 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మెనూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బల పర్చిన సర్పంచ్ అభ్యర్థి అశోక్ పటేల్ తెలిపారు. ఉంగరం గుర్తుకు గ్రామ ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే కాంతారావు సహకారం తో అధిక నిధులు మంజూరు చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామం గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు మెనూర్ గ్రామానికి సూసైటిలో 50 లక్షల నిధులు మంజూరు చేయడం తో నూతన సీసీ రోడ్లు వేసి కాలనీ వాసులకు సీసీ రోడ్డు వేసి వారికి సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. దళిత వాడాలో 22 లక్షల నిధులు మురికి కాలువ కు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇల్లు లేని వారికి గ్రామంలో 34 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మాణ దశలో ఉన్నాయని వాటికీ డబ్బులు కూడా లబ్దిదారుల ఖాతాలలో కూడా జమ కావడం జరిగిందని తెలిపారు. గ్రామంలో ఇల్లు కట్టుకునే వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాలలో ఏళ్ళ తరబడి ఉన్నటువంటి వంట గది సమస్య కోసం 10 లక్షల నిధులు మంజూరు చేసి పాఠశాలకు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. గ్రామ రైతులకు ఊయోగ పడే ఎన్నో ఏళ్ళ నుండి ఎదురు చూస్తున్న రైతన్నలకు దారి కోసం మెనూర్ గ్రామం నుండి అవాల్గవ్ గ్రామ శివారు వరకు 3.70 ( మూడు కోట్ల డెబ్బై ) లక్షల నిధులు మంజూరు చేసి రైతన్నలకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు బల పర్చిన అభ్యర్థిగా అన్ని వర్గాల ప్రజలు ఉంగరాన్ని ఓటు వేసి ఆశీర్వదిస్తే గ్రామం లో విద్యా, వైద్యం, పరిశు



భ్రత, ప్రజల సమస్యలు, విధి లైట్లు, పెన్షన్ దార్లకు నూతన పెన్షన్ అమలు చేసే వరకు గ్రామ ప్రజలకు పంచాయతీ ద్వారా సేవాలు అందిస్తానని తెలిపారు. ప్రధానంగా పాఠశాలల అభివృద్ధి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల ద్వారా ప్రవేటు కంటే దిటుగా విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఏర్పడేటట్లు పర్యవేక్షణ ద్వారా విద్యా అందె విధంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి హెల్త్ సబ్ సెంటర్ ద్వారా గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవాలు అందె విధంగా హెల్త్ క్యాంపుల ద్వారా వైద్య సేవాలు అందిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలకు వారి సేవల కోసం అందుబాటులో ఉండి ప్రజలకు దగ్గరగా ఉండి వారి యొక్క సమస్యలు, పనులను దగ్గరగా ఉండి చేసి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తేది 17 నాడు అందరు తప్పకుండ ఉంగరాన్ని ఓటు వేసి మీ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ ఒక్క ఓటు గ్రామ అభివృద్ధి కోసం ఎంతో విలువైనది కావున అందరు ఓటు హక్కు కల్గిన వారు ఓటు వేసి ఓటు శాతన్ని పెంచాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బల పర్చిన సర్పంచ్ అభ్యర్థి అశోక్ పటేల్ తో పాటు 10 వార్డు మెంబర్లకు ఓటు వేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బల పర్చిన సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల అభ్యర్థుల యొక్క పేర్లు ఈ విధంగా ఉన్నాయి.

జంషెడ్ వార్ అశోక్ పటేల్ - సర్పంచ్ అభ్యర్థి - ఉంగరం గుర్తు.

1) షేక్ ఉస్మాన్ - మొదటి వార్డు అభ్యర్థి - గౌన్ గుర్తు. 2) మంగవార్ నంద - 2వ వార్డు అభ్యర్థిని - గౌన్ గుర్తు. 3) సబడే దౌలాజి - 3వ వార్డు అభ్యర్థి - స్టూల్ గుర్తు. 4) మొగేవార్ నరేష్ - 4వ వార్డు అభ్యర్థి - గ్యాస్ పోయి గుర్తు.

5) సాయిలు మారేపల్లివార్ - 5వ వార్డు అభ్యర్థి - స్టూల్ గుర్తు. 6) అనిత పల్లెవార్ - 6వ వార్డు అభ్యర్థిని - గౌన్ గుర్తు. 7) సబడే మల్కయ్య - 7వ వార్డు అభ్యర్థి - గ్యాస్ పోయి గుర్తు .8) పిట్లవార్ రవీందర్ - 8వ వార్డు అభ్యర్థి - గ్యాస్ పోయి గుర్తు .9) సబడే సవిత - 9వ వార్డు అభ్యర్థిని - స్టూల్ గుర్తు. 10) కవిత పులికండ్ల వార్ - 10 వ వార్డు అభ్యర్థిని - గ్యాస్ పోయి గుర్తులను ఓటు వేసి గెల్పించి గ్రామ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఎన్నికల సామాగ్రితో గ్రామాలకు బయలుదేరిన ఎన్నికల సిబ్బంది





జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 10: మొదటి విడత ఈ నెల 11(గురువారం)న మండలంలోని 31 గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులతో పాటు 283 వార్డులకు జరిగే ఎన్నికలకు సంబంధించిన సిబ్బందికి మండల కేంద్రంలోని హైస్కూల్లో బుధవారం సమావేశం నిర్వహించిన రిటర్నింగ్ అధికారులు వారికి అవసరమైన ఎన్నికల సామాగ్రిని అందజేశారు. ఎన్నికల సామాగ్రిని తీసుకున్న సిబ్బంది వారికి కేటాయించిన గ్రామాలకు వాహనాలలో తరలి వెళ్లారు. మండలంలో 36 గ్రామ పంచాయతీలు ఉండగా 5 గ్రామాల సర్పంచ్లతో పాటు 59 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో 31 గ్రామ పంచాయతీలు, 283 వార్డు సభ్యులకు ఎన్నికలు జరుగనున్నాయి. మండలంలో 36 మంది రిటర్నింగ్ అధికారులు, 304 మంది పివోలు. 386 వోపివోలు ఎన్నికల విధులలో పాల్గొననున్నారు.

# సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం





జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సచ్‌దేవా స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో వార్షిక క్రీడా దినోత్సవం విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది బుధవారం ఉదయం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టిపిసిలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పనిచేస్తున్న చందన్ కుమార్ సమంత హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశం అందించారు.కార్యక్రమానికి గౌరవ అతిథులుగా స్కూల్ చైర్మన్ సౌరభ్ సచ్‌దేవా, మానవనరుల విభాగం అధికారి విజయ్ కుమార్ సిక్దార్, అలాగే ప్రముఖ ప్రతినిధులు ఎ.కె. సింగ్ (ఉప ప్రధాన మహా(వ బంధ కుడు%– %సమాచార సాంకేతిక విభాగం), కె.వి.ఎం.కే. శ్రీనివాస్ (ఉప మేనేజర్%– %మానవనరుల విభాగం) పాల్గొన్నారు.స్కూల్ ప్రిన్సిపాల్ గ్యానచంద్ అతిథులను సాదరంగా ఆహ్వానిస్తూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో క్రీడల ప్రాధాన్యతను ఉటంకించారు.తరువాత విద్యార్థులు 100 మీటర్ల పరుగుల నుండి రీలే రేసులు, జంప్ ఈవెంట్లు, క్రీడా నైపుణ్య ప్రదర్శనలు వంటి పలు ట్రాక్ %& ఫీల్డ్ విభాగాల్లో తమ ప్రతిభను మెరిపించారు. ప్రతి విభాగంలో విద్యార్థుల పోటీ తత్వం, క్రీడాస్ఫూర్తి అందరినీ ఆకట్టుకుంది.క్రీడా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమం అత్యంత ఘనంగా సాగింది. వివిధ విభాగాల్లో అగ్రస్థానాలు సాధించిన విద్యార్థులకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి వారిని సన్మానించారు.తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లల ప్రదర్శనలకు చప్పట్లు కొడుతూ ఉత్సాహపరిచారు. వారి హాజరు కార్యక్రమానికి మరింత ఉత్సవ వాతావరణాన్ని తీసుకొచ్చింది.ఈ వార్షిక క్రీడా దినోత్సవం ద్వారా విద్యార్థుల శారీరక దృఢత్వం, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు వర్ధిల్లేలా స్కూల్ తీసుకుంటున్న కృషిని మరోసారి ప్రతిబింబించింది.






# తప్పుడు ఆరోపణలు చేసిన వారికి షోకాజ్ నోటీసులు

- కోటి రూపాయల- పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక



శేరిలింగంపల్లి డిసెంబర్ 10 మియాపూర్ లోని బస్ బాడీ వద్ద గల కాళీ మాత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు అవకతవకలకు పాల్పడుతున్నాడని తప్పుడు ప్రచారం చేస్తున్న టి. సంతోష్ రెడ్డి, మాజీ పూజారి బి. సందీప్, జి. శ్రావణ్ కుమార్, గోపాల్, సాయి లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు శ్రీ కనకదుర్గమ్మ కాళీ మాత టెంపుల్ కమిటీ సభ్యులు తెలిపారు. బుధవారం రోజు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము 2000 సంవత్సర%శీ% నుండి ఆర్. కృష్ణ గౌడ్ కమిటీ అధ్యక్షుడు గా ఉన్నారని, మేము ఆలయానికి సంబంధించిన అన్ని లావాదేవీలు చట్టబద్ధంగానే చేశామని తెలిపారు. పాత కమిటీ లో ఉన్న సభ్యులు భక్తులు ఇచ్చిన విరాళాలను పక్కదారి పట్టించిందనీ, ఓ భక్తుడు అందజేసిన వెండి కోరటం సందీప్ అనే పూజారి ఇంట్లో పెట్టుకున్నాడని అతనే ఒప్పుకున్నట్లు తెలిపారు. శ్రావణ్ కుమార్ అనే వ్యక్తి 14 లక్షలకు సంబంధించి లెక్కలు చూపాలని, కమిటీలో లేనీ సాయి అనే వ్యక్తి నీ ఆలయ%శీ% లోకి ఎలా రానిచ్చారనీ ప్రశ్నించారు. వాళ్ళు చేసిన ఆరోపణలకు సమాధానం చెప్పకపోతే కోటి రూపాయల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే వారి పై సైబరాబాద్ సీపీ, డీసీపీ, ఎసిపి, సి ఐ లకు పిర్యాదు చేసినట్లు తెలిపారు. వాళ్ళ ప్రవర్తన నచ్చక కమిటీని నుండి తొలిగించగా ఆలయ పూజారి సందీప్ తన జీవనాధారం పోయిందనీ, తనని పూజారిగా పెట్టుకోవాలని కోర్టుకు వెళ్లాడని పై కోర్టు కొట్టేస్తే జిల్లా కోర్టు కు వెళ్లడం జరిగిందనీ తెలిపారు. ఆలయానికి సంబంధించిన నగలు, డబ్బులు బ్యాంక్ అకౌంట్ తీసి అందులో భద్రపరిచామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఆర్. కృష్ణ గౌడ్, జనరల్ సెక్రటరీ ఏకాంత్ గౌడ్, జాయింట్ సెక్రటరీ పాపి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ టి.రామచందర్, పూజారి మనోజ్ కుమార్ పాఠక్, కమిటీ సభ్యులు రేఖా, రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో మానవతా పరిమళం

- పేద వితంతువులకు బట్టలు పంపిణీ



పెద్దపల్లి టౌన్ డిసెంబర్10 అక్షరం న్యూస్

క్రిస్మస్ పండుగ సందర్భంగా పెద్దపల్లిలోని కల్వరి ప్రత్యక్షత ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో కూడిన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ ఉత్సవంలో ముఖ్యంగా నిరుపేద వితంతువులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాస్టర్ బొంకూరి షేద్రక్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు, నిస్సహాయులకు సాయం చేయడమే క్రీస్తు ప్రేమను ఆచరణలో పెట్టడం అన్నారు. శ్యామ్ సిస్టర్ రహేల ఈ సేవలో పాల్గొనడం తమకు దేవుడిచ్చిన గొప్ప బహుమతి అని తెలిపారు. సంఘ సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పేద వితంతువులకు బట్టలు అందజేయడంలో కీలక పాత్ర పోషించారని, మతపరమైన ఉత్సవాన్ని సేవా కార్యక్రమంతో కలిపి నిర్వహించినందుకు స్థానికులు మందిరాన్ని, పాస్టర్ షేద్రక్, సిస్టర్ రహేలను అభినందించారు

# ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓకి వినతి



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్10/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రహమాన్, మారబోయిన అంజిబాబు జమ్మికుంట మండల విద్యాధికారి హేమలతకి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.. కొద్దిపాటి జీతంతో పని చేస్తున్నప్పటికీ టీచర్స్ కి 8 గంటల పని కంటే ఎక్కువ చెపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో ఉద్యోగ భద్రత లేకుండా ఏ సమయంలోనైనా తొలగించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పిఫ్, ఈఎస్ఐ బెనిఫిట్ అందరికి లేదని, సాధారణ సెలవులు కల్పించాలని, ప్రభుత్వ సెలవు దినాలలో అదనంగా పని చేసినట్లయితే జీతం యాజమాన్యం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయురాలకు ప్రతి పాఠశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళ టీచర్స్ కి కనీసం క్లాస్ లో కూర్చోకుండా చేస్తున్నారని, వరుసగా 9గంటలు కూర్చోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓ ని కోరారు.. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

# బసంత్‌నగర్‌లో భారీ ర్యాలీ





- **చక్రవాకం ఫేమ్ సెల్వరాజ్ కుమార్,జబర్దస్త్ యాక్టర్స్ రాము,వినోద్ లు పాల్గొనడంతో ఉత్సాహం రెట్టింపు.**

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

బసంత్‌నగర్ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 09-12-2025, మంగళవారం, ప్రముఖ నటుడు, చక్రవాకం సీరియల్ ఫేమ్ సెల్వరాజ్ కుమార్, జబర్దస్త్ యాక్టర్స్ రాము %ఒ% వినోధ్ ప్రత్యేక అతిథులుగా గ్రామంలో సందడి చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా, భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని తమ అభిమానం మరియు మద్దతును తెలియజేశారు.ఆలయ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ, గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగి గుట్ట క్వార్టర్స్ వరకు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. ప్రతి వర్గానికి చెందిన మహిళలు, యువత, వృద్ధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ర్యాలీకి నాయకత్వం వహించిన నటుడు సెల్వరాజ్ కుమార్ మాట్లాడుతూ "బసంత్‌నగర్‌ను ఆదర్శ గ్రామంగా మార్చే స్పష్టమైన విజన్ ఉన్న వ్యక్తి పరికిపండ్ల రామ్. సేవాభావంతో పని చేసే నాయకులు ప్రజల ఆశీర్వాదం పొందుతారు. బసంత్‌నగర్ అభివృద్ధికి రామ్ సరైన నాయకుడు" అనిపేర్కొన్నారు.ర్యాలీలో పాల్గొన్న ప్రజలు పరికిపండ్ల రామ్ అభ్యర్థిత్వానికి ఘన స్వాగతం పలికి, "అభివృద్ధి %-% సేవ %-% పారదర్శకత" ఆధారంగా ఉన్న ఆయన మేనిఫెస్టోకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.సర్పంచ్ అభ్యర్థి పరికిపండ్ల రామ్ మాట్లాడుతూ "ప్రజలు ఇచ్చిన ఈ ప్రేమ, నమ్మకం నాకు బాధ్యతను మరింత పెంచింది. బసంత్‌నగర్‌ను ఆరోగ్య, విద్య, ఉపాధి, వ్యవసాయం, పర్యావరణం, పారదర్శక పాలనలో తెలంగాణలోనే 'స్మార్ట్ - మోడల్ - ఆదర్శ' గ్రామంగా నిలబెట్టడం మా సంకల్పం" అని అన్నారు. కాగా సర్పంచ్ ఎన్నికల్లో ఇలా టీవీ సినిమా యాక్టర్ తేవడం విశేషంగా చెప్పుకుంటున్నారు.




# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

- **స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం: రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝ**

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం 05 మండలాలలో 95 గ్రామపంచాయతీలు 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్, మంచిర్యాల జోన్ పరిధిలో.. దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట 04 మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్.మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు- 1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 538.ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది.. పెద్దపల్లి జోన్ పరిధిలో 04 (గోదావరి బ్రిడ్జ్ , ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి ,గుంపుల ) మంచిర్యాల జోన్ పరిదిలో 05 (పారేపల్లి %శ% రోడ్,తాండూర్ ఐబి,ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్,గూడెం ,ఇందారం) ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్ లలో




నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోనగదు : 03 కేసు లలో 6,84,910 లక్షలు సిజ్‌లిక్కర్ సంబందించి 200 కేసు లలో 1323 లీటర్లు సిజ్ దాని విలువ 8,57,553గంజాయి 03 కేసులు 1750 గ్రామ్స్ సిజ్, దాని విలువ 87,000పిడియస్ రైస్ కేసు 01, 17 క్వింటాళ్లు సిజ్, దాని విలువ 30,000మొత్తం విలువ 16,59,463 రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 357 కేసులలో 781 మందిని బైండోవర్ చేయడం జరిగింది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరిపై పై 01 ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి కేసుల నమోదు చేయడం జరిగిందిˇరామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 35 గన్ లైసెన్లు కలిగినటువంటి 34 మంది గన్స్ డిపాజిట్ చేయడం జరిగింది. 01 ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. 30 లైసెన్సులు 47 గన్స్ బ్యాంకులకు సంబంధించినవి కలవు.మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీసీపీ -02, ఏసీపీ -06, సీఐ-30,ఎస్ ఐ లు - 95, ఏఎస్ ఐ / హెడ్ కానిస్టేబుల్- 270, కానిస్టేబుల్ - 520, హెూం గార్డ్స్ - 240, ఆర్మూడ సిబ్బంది - 170, %ను=ు% టీమ్స్ - 72, మిగతా సిబ్బంది -200 సుమారు 1600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్‌లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధం, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, ధైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం

# పారదర్శక పాలన సిపిఐతోనే సాధ్యం

- **సమస్యల పరిష్కారమే సిపిఐ ప్రధాన ఎజెండా**
- **సిపిఐని గెలిపించి అభివృద్ధికి అండగా నిలవండి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని**
- **పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషిచేయడమే సిపిఐ ప్రధాన ఎజెండా అని, సిపిఐ ప్రజాప్రతినిధుల లక్ష్యమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామపంచాయతి ఎన్నికలను పురస్కరించుకొని బుధవారం చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి, పెనగడప, అంబేద్కర్ నగర్ గ్రామపంచాయతీల్లో, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని శేషగిరినగర్, తెలగారమవరం, హేమచంద్రాపురం, గడ్డిగుట్ట గ్రామపంచాయతీల్లో విస్తృతంగా పర్యటించి అభ్యర్థులకు, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ గ్రామాల్లో పారదర్శక పాలనా సిపిఐ ప్రజాప్రతినిధులతోనే సాధ్యమని, ప్రజలకు వెన్నంటి ఉండేది సిపిఐ ప్రజా



ప్రతినిధులేనన్నారు. ప్రజల్లో మమేకమై గ్రామస్వపరిపాలన కోసం సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గడిచిన రెండేళ్లలో ప్రభుత్వంతో కొట్లాడి వివిధ పథకాల్లో నిధులు రాబట్టి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, ప్రజాసమస్యలు పరిష్కరించగలిగామన్నారు. ప్రతి పథకాన్ని గ్రామీణ పేదలగడప చేర్చే బాధ్యతాయుత పాలనకు కమ్యూనిస్టు పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.





# ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో కుక్కల బెడద.. వెంబడించి వెంటాడుతున్నాయి..



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో కుక్కల బెడద రోజురోజుకూ తీవ్రమౌతుందనే ఆందోళనను సిపిఎం నాయకులు వ్యక్తం చేశారు. కాలనీ పరిసరాల్లో నిర్బంధంగా తిరిగే కుక్కలు, పిల్లలు%-%పెద్దలు ఎవరినైనా వెంబడించి దాడి చేస్తున్నాయని, ఈ ఉదయం మాత్రమే ఐదుగురిపై కుక్కల దాడి జరిగి తీవ్ర గాయాలు అయ్యాయని నాయకులు తెలిపారు.ఈ దాడిలో గాయపడిన వారు:ఈదునూరి రాజేష్, ఈదునూరి భాగ్య, గౌశిక దుర్గమ్మ, పేగడపల్లి రుద్ర, ఈ నర్మదా.ఇకపోతే, ?????లో కూడా పాఠశాలకు వెళ్లే చిన్నారిపై కుక్కల దాడితో గాయాలు జరిగిన సంఘటనలు నమోదు కావడం కాలనీ వాసుల్లో మరింత ఆందోళన కలిగించిందని పేర్కొన్నారు.సిపిఎం ఏరియా కమిటీ నాయకులు మాట్లాడుతూ "అన్నపూర్ణ కాలనీలో ప్రజలు భయంతో ఉండే పరిస్థితి వచ్చింది. ఉదయం వాకింగ్ కు వెళ్లే వారు కూడా కుక్కల నుంచి తప్పించుకోవడం కష్టమైపోయింది. మున్సిపల్ అధికారులు యథావిధిగా చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది", అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు."కాలనీ వాసులను కుక్కల బెడద నుంచి వెంటనే రక్షించడానికి, పట్టణ పంచాయతీ/మున్సిపల్ అధికారులు అత్యవసర చర్యలు చేపట్టాలి. నిర్బంధ కుక్కలను పట్టు, టీకాలు, శునక నియంత్రణ చర్యలు తక్షణం ప్రారంభించాలి" అని వారు డిమాండ్ చేశారు.ఈ ప్రకటనను సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఏం. రామాచారి ఈ ప్రకటనకు బిక్షపతి, ఎన్. శంకర్, జి. లక్ష్మారెడ్డి, కాదాసి మల్లేష్, పి. నాగలక్ష్మి విడుదల చేశారు.

# టిఆర్ఎస్ డి పార్టీలో చేరికలు




పార్టీలోకి ఆహ్వానించిన తోడేటి శంకర్ గౌడ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గానికి చెందిన పలువురు కుల సంఘాల నాయకులు మహిళలు పెద్ద ఎత్తున తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ విధి విధానాలు నచ్చి బుధవారం రామగుండం నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో.. టిఆర్ఎస్ డి పార్టీలో చేరారు. రామగుండం నియోజకవర్గం లో వివిధ ఏరియాలకు చెందిన చర్మకారుల సంఘం, దళిత సంఘాల నాయకులకు వీరికి తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ , పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. రామగుండం నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీని నియోజకవర్గ వ్యాప్తంగా బలోపేతమే దిశగా ముందుకు పోతూ మండల స్థాయి గ్రామస్థాయి వరకు వివిధ డివిజన్లలో.. పార్టీ మరియు అనుబంధ సంఘాల కమిటీలు వేయనున్నమని అన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతామని వీరిలాగే నియోజకవర్గం లోని ఇతర కుల సంఘాలు, యువకులు విద్యార్థులు మేధావులు కార్మిక కర్షకులు పార్టీలోకి రావలసిందిగా కోరారు. పార్టీలో చేరిన నాయకులకు రానున్న రామగుండం కార్పొరేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని డివిజన్ల పార్టీ తరఫున అభ్యర్థులను నియమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో, పార్టీ రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు తోడేటి స్వరూప, నాయకులు తాళ్ళపెల్లి శ్రీహరి గౌడ్, బాలసాని కొమురయ్య సరోజన, లతోపాటుపార్టీలో చేరిన చర్మ కారుల సంఘం, దళిత కుల సంఘాల వారు.పైస శ్రీకాంత్, పాలపర్తి నాగరాజు,పైస రంజిత్,జానకిరామ్,సింగపురం సుశీల,పద్మ, రత్నం,రాజు, మల్లయ్య లతో పాటు 20 మంది నాయకులు చేరిన వారిలో ఉన్నారు.

# అభివృద్ధికై కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించండి


- **8వ వార్డు అభ్యర్థి ముక్కెర శ్రీనివాస్ గెలుపుకు ముమ్మర ప్రచారం నిర్వహించిన న్యాయవాది మారపాక రమేష్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ డిసెంబర్ 10/అక్షరం న్యూస్:అభివృద్ధికై కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని, 8వ వార్డు అభ్యర్థి ముక్కెర శ్రీనివాస్ గెలుపుకు న్యాయవాది మారపాక రమేష్ కుమార్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. చుంచుపల్లి మండలంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, 8వ వార్డ్ నుంచి ముక్కెర శ్రీనివాస్ (గొల్ల) శ్రీనివాస్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కృషి చేస్తున్నారని, గ్రామాభివృద్ధిపై కట్టుబాటు, గ్రామ ప్రజలకు మరింత సేవా చేసేందుకు సీరియల్ నంబర్ 2 గ్యాస్ స్టౌవ్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి గొల్ల శ్రీను, శివ జ్యోతి, ప్రకాశ్, బాబ్జీ, జెల్లీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ కన్నా ప్రియాంక బెటర్ !





హైదరాబాద్,డిసెంబర్ 10 అక్షరం న్యూస్:

లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి

నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.

# 'మీ డబ్బు.. మీ హక్కు'

**అన్‌క్లెయిమ్డ్ మనీ సొంతం చేసుకోండి**

**ప్రధాని మోడీ మరోమారు పిలుపు**



న్యూఢిల్లీ,డిసెంబర్10 అక్షరం న్యూస్:

అన్ క్లెయిమ్డ్ ఆస్తు విషయంలో ఆర్‌బిఐ ఇటీవలే మార్గదర్శకాలను జారీ చేసింది. దీంతో ప్రజల్లో కొంత చైతన్యం వచ్చింది. ఇప్పుడు ప్రధాని మోడీ కూడా తనవంతుగా ప్రచారం మొదలు పెట్టారు. ఇది ప్రజలకు మేలు చేస్తుందన్న భావనలో ఆయన ప్రకటన చేశారు. క్లెయిమ్ చేయని ఆస్తుల గురించి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 'లింక్డిన్' ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. మరిచిపోయిన, క్లెయిమ్ చేయని నగదును దక్కించుకునేందుకు ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు అందుకోసం 'మీ డబ్బు.. మీ హక్కు' మూమెంట్‌లో పాల్గొనాలని సూచించారు. భారతీయ బ్యాంకుల్లో రూ.78 వేల కోట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల్లో రూ.14 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్ కంపెనీల్లో రూ.3వేల కోట్లు, డివిడెండ్లు రూ.9వేల కోట్లు క్లెయిమ్ చేయకుండా ఉన్నాయని చెప్పారు. ఇటువంటి ఆస్తుల గురించి తెలుసుకునేందుకు సంబంధిత వెబ్‌సైట్లను ఆయన పంచుకున్నారు. ప్రతి పౌరుడు తనకు చెందిన సొమ్మును తిరిగి పొందేందుకే ఈ మూమెంట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. మర్చిపోయిన ఆస్తులను కొత్త అవకాశంగా మార్చుకోండి. ఈ మూమెంట్‌లో భాగం కండి. ఈ ఆస్తుల వివరాలు ప్రజలను ఆశ్చర్యపరుస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ.. ఇవన్నీ ఎన్నో కుటుంబాలు కష్టపడి కూడబెట్టిన పొదుపు, పెట్టుబడులను సూచిస్తున్నాయని ప్రధాని తన పోస్టులో రాసుకొచ్చారు. ఇప్పటికే రూ.2వేల కోట్ల విలువైన ఆర్థిక ఆస్తులను ఈ ఏడాది అక్టోబరు, నవంబరుల్లో అర్హులైన హక్కుదార్లకు అందించామని చెప్పారు. అనేక కారణాల వల్ల క్లెయిమ్ చేసుకోకుండా ఉన్న బ్యాంకు డిపాజిట్లు, బీమా, డివిడెండ్లు, షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, పింఛన్ లాంటి ఆర్థిక ఆస్తులను సంబంధిత హక్కుదారులకు, చట్టబద్ధ వారసులకు అందించాలన్న లక్ష్యంతో 'యువర్ మనీ, యువర్ రైట్' కార్యక్రమాన్ని అక్టోబరు 4న దేశవ్యాప్తంగా ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులోభాగంగా ప్రజాప్రతినిధులు, జిల్లా పాలనా అధికారులు, ఆర్థిక సేవల అధికారులతో అక్టోబరు నుంచి డిసెంబరు 5 వరకు 477 జిల్లాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి.. ప్రజలకు అవగాహన కల్పించినట్లు రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరీ ఇప్పటికే వెల్లడించారు. ఆర్థిక సంస్థల్లో ఉండిపోయిన తమ ఆర్థిక ఆస్తులను పొందేందుకు అనుసరించాల్సిన విధివిధానాలను తెలిపి, సందేహాలను పరిష్కరించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించే విషయాలను ప్రధాన ప్రాంతీయభాషల్లోనే అందించామని వెల్లడించారు. తక్కువ సమయం నిడివితో వీడియో సందేశాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించామని మంత్రి తెలిపారు. ఆర్‌బీఐ, సెబీ, ఐఆర్‌డీఏఐ, పీఎఫ్‌ఆర్‌డీఏ, ఐఈపీఎఫ్ఏ లాంటి ఆర్థిక రంగ నియంత్రణ సంస్థలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నాయని వివరించారు. ప్రజలు తమ అన్÷-లకెయిమ్డ్ ఆర్థిక ఆస్తులను కనుగొనడంలో ఆర్‌బీఐ 'ఉద్గమ్', ఐఆర్‌డీఏఐ 'బీమా భరోసా', సెబీ 'మిత్రా' సమర్థంగా ఉపయోగపడుతున్నాయని మంత్రి తెలిపారు.

# అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి

- గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం
- సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం
- స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు
- గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్




హైదరాబాద్,డిసెంబర్10 అక్షరం న్యూస్:

హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం ప్రారంభించిన గూగుల్.. నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు. స్టార్టప్‌లు యూనికార్న్ స్థాయికి ఎదిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు ఇద్దరు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో ఓ స్టార్టప్‌ను ప్రారంభించారని తెలిపారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని గుర్తుచేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని వివరించారు. జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్‌ను ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్టప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.' గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో చాలా స్టార్టప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్టప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్టప్స్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోలుస్తాం. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్టప్స్ కూడా అదే విధంగా ఉండాలి. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్టప్స్, ఇన్నోవేటీవ్ స్టార్టప్స్, ఐపీ ఇంటెన్సీవ్ స్టార్టప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.'హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ హబ్‌గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం. కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్‌ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్‌ను వినియోగించుకోండి. తద్వారా స్టార్టప్‌లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే ఎన్నో జీసీసీలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయని.. స్టార్టప్‌లు సైతం ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ముందుకువెళ్లాలని సూచించారు.

# వెండి బంగారమవుతోంది

- బంగారంతో పోటీ పడుతున్న ధరలు
- సామాన్యులకు చుక్కలు చూపుతున్న రేట్లు



న్యూఢిల్లీ,డిసెంబర్10అక్షరం న్యూస్:

నిన్నమొన్నటి వరకు పసిడి గురించి బెంగెట్టుకున్న వారంతా ఇపపుడు వెండిపైనా బెంగపడుతున్నారు. బంగారం లాగే వెండి కూడా బంగారమయ్యింది. వెండి ధరల గురించి చర్చించుకుంటున్నారు. బంగారంతో పాటు ఇన్నాళ్లు పెరిగిన వెండి.. ఇప్పుడు పసిడిని దాటేసి పరుగులు పెడుతోంది. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఔన్సు 60 డాలర్లు దాటేసింది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వెండి ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం రూ.1.92 లక్షలు పలుకుతోంది. సరిగ్గా ఏడాదిక్రితం తొలిసారి రూ.లక్ష మార్కును దాటిన వెండి.. ఇప్పుడు రూ.2 లక్షల మార్కు దిశగా దూసుకెళుతోంది. అంతర్జాతీయ విపణిలో గత కొన్ని రోజులుగా 50 డాలర్లు పైన ట్రేడయిన వెండి ఒక్కసారిగా దాదాపు 5 శాతం మేర పెరిగింది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, సరఫరాలో అంతరాలు దీనికి కారణమని అనలిస్టులు పేర్కొంటు న్నారు. ఫెడ్ వడ్డీ రేట్లను పావు శాతం మేర తగ్గిస్తుందన్న అంచనాలు ఈసారి బలంగా ఉన్నాయి. రేట్ల కోత చేపట్టినప్పుడు సాధారణంగా బంగారం, వెండి వంటి లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్ల కోత ప్రకటించాక వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం ఇంట్లో వస్తువులు, ఆభరణాలకు మాత్రమే వెండిని వినియోగించేవారు. కానీ, పారిశ్రామికంగానూ వెండి అవసరం పెరుగుతుండడంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, ఈవీ కాంపోనెంట్స్‌లో దీని వినియోగం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా వెండి ఉత్పత్తి పెరగకపోవడంతో ఈ లోహానికి డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే గతంలో బంగారం ధర 59 శాతం మేర పెరగ్గా.. వెండి ధర ఏకంగా 107 శాతం మేర పైకెగిసింది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కిలో వెండి రూ.1.92 లక్షల వద్ద ఉంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. ఆర్నమెంట్‌కు వినియోగించే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1.20 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,207 డాలర్ల వద్ద ట్రేడవుతోండగా.. వెండి ఔన్సు 61.49 డాలర్లు వద్ద కొనసాగుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో వెండి, బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. వెండి రికార్డు గరిష్టాలకు చేరుకుంది. బుధవారం వెండి కిలోకు ఏకంగా 9000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ఏకంగా రూ. 2, 07, 000కు చేరుకుంది. అనుకున్నట్టుగానే రెండు లక్షలు దాటేసింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 19, 450కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 30, 460కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 19, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 19, 450కి చేరింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

# గ్లోబల్ సమ్మిట్ పేరుతో రియల్ దోపిడీ ప్లాన్

- **రైజింగ్ సమ్మిట్ అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్న హరీష్**

హైదరాబాద్,డిసెంబర్10 కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. ఇది గ్లోబల్ సమ్మిట్ కాదని.. భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ సమ్మిట్ అంటూ వ్యాఖ్యలు చేశారు. అందాల పోటీల్లాగే, ఏఐ సమ్మిట్ లాగే.. గ్లోబల్ సమ్మిట్ కూడా అట్టర్ ఫ్లాప్ షో అయ్యిందంటూ కామెంట్స్ చేశారు. పెట్టుబడుల కట్టు కథలు చెప్పి, కోట్లు ఖర్చు చేసి గ్లోబల్ సమ్మిట్‌ను అట్టర్ ఫ్లాప్ చేశారంటూ ఫైర్ అయ్యారు. గ్లోబల్ సమ్మిట్ పేరిట రియల్ ఎస్టేట్ స్కాంకు తెరతీశారంటూ మాజీ మంత్రి సంచలన ట్వీట్ చేశారు. 'విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదు, దాన్ని చేరుకునే మిషన్ లేదు, విజన్ డాక్యుమెంట్ కాదు.. 'విజన్ లెస్' డాక్యుమెంట్. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ అంటున్న రేవంత్ రెడ్డి.. తెలంగాణను కొల్లగొడుతున్న చోర్. గ్లోబల్ సమ్మిట్‌లో ఎంవోయూల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవు. రెండేళ్లుగా కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు గ్రౌండ్ అయ్యాయి? ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయి.. దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ ÷-లబెయిర్, సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు.

# వారణాసిలో యుగయుగాల చరిత్ర

**ఐదు అవతారాల్లో కనిపించనున్న మహేశ్**

సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కలయికలో రూపొందుతున్న పాన్ వరల్డ్ చిత్రం 'వారణాసి' మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇండియన్ సినిమా చరిత్రలోనే రికార్డు స్థాయి బ్జడెట్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ ప్రాజెక్ట్‌ను గ్లోబల్ ఆడియెన్స్‌కు చేరవేయాలనే లక్ష్యంతో రాజమౌళి ప్రతి ప్రమోషన్‌ను అత్యున్నత స్థాయిలో ప్లాన్ చేస్తున్నారని సమాచారం. ఇక ఇదిలా ఉంటే వారణాసికి సంబంధించిన మరో వార్త కూడా నెట్టింట వైరల్‌గా మారింది. చిత్రంలో మహేష్ ఏకంగా ఐదు అవతారాల్లో కనిపించబోతున్నాడని అంటున్నారు. సినిమాలో చాలా యుగాలు చూపించబోతున్న నేపథ్యంలో యుగానికి ఓ అవతారంలో మహేష్ కనిపిస్తాడా అని ముచ్చటించుకుంటున్నారు. గెటప్స్ ఏంటో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే . రాజమౌళి అయితే వీటిని ఇప్పట్లో రివీల్ చేసే అవకాశం అసలు లేదు. వారణాసిలో మహేష్ రెండు లుక్స్ లో కనిపించబోతున్నారనే క్లారిటీ ఇప్పటికే ఉంది. రుద్ర అనే పాత్రతో పాటు రాముడిగా కనిపించి మహేష్ అలరించనున్నాడు. ఇదే క్రమంలో తాజాగా సోషల్ మీడియాలో వెలుగుచూసిన కొన్ని ఫోటోలు భారీ హంగామా సృష్టించాయి. లాస్ వెగాస్‌లోని ప్రపంచ ప్రసిద్ధ స్ఫియర్ బాల్‌పై 'వారణాసి' గ్లింప్స్ ప్రదర్శించారన్న న్యూస్ విపరీతంగా వైరల్ అయింది. స్ఫియర్ బాల్‌పై మహేష్ బాబు విజువల్స్ తిరుగుతున్నట్లు కనిపించే ఆ ఫోటోలు నెట్టింట్లో వేగంగా స్ప్రెడ్ కావడంతో అందరు నిజమేనని నమ్మారు. కాని వాస్తవానికి అవి అసలు నిజం కావని తర్వాత తేలింది. ఆ ఫుటేజ్, ఫోటోలు అన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవి మాత్రమే అని పరిశీలనలో బయటపడింది. దీంతో చాలామంది అభిమానులు, నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే స్ఫియర్ బాల్‌పై ప్రమోషన్ చేయడం అసాధ్యమేమి కాదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండ్లు, సినిమాలు అక్కడ తమ కంటెంట్‌ను ప్రదర్శిస్తున్న దృష్ట్యా, సరైన మొత్తాన్ని చెల్లిస్తే 'వారణాసి' టీమ్ కూడా భవిష్యత్తులో అలాంటి గ్లోబల్ ప్రమోషన్ చేయవచ్చని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.





# త్రివిక్రమ్-వెంకటేశ్ కాంబో

**ఆదర్శ కుటుంబం టైటిల్ ఖరారు**



త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ కథానాయకుడిగా రూపొందుతున్న మూవీని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'హౌస్ నం47 ' అనేది ఉప శీర్షిక. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన తర్వాత దీనికి సంబంధించిన ఎన్నో పేర్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటికి చెక్ పెడుతూ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. అలాగే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు తెలుపుతూ వెంకటేశ్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడా పంచుకున్నారు. వచ్చే ఏడాది వేసవిలో దీన్ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. తాజాగా పంచుకున్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ సింపుల్‌లుక్‌లో మధ్యతరగతి వ్యక్తిగా ఆకట్టుకుంటున్నారు. సంచలన విజయం సాధించిన 'సంక్రాంతికి వస్తున్నాం' తర్వాత వెంకటేశ్ సోలోగా నటిస్తున్న సినిమా ఇదే. వెంకటేశ్ కథానాయకుడిగా ఇదివరకు వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' సినిమాలకు త్రివిక్రమ్ స్క్రిప్ట్‌ని అందించారు. దీంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. త్రివిక్రమ్ గత చిత్రాల్లాగే ఇందులోనూ ఇద్దరు నాయికలకు అవకాశమున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆ పాత్రల కోసం త్రిష, నిధి అగర్వాల్‌తో పాటు రుక్మిణీ వసంత్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం బలంగా వినిపిస్తోంది. దీనితో పాటు వెంకటేశ్ వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబోలో రానున్న 'మన శంకర వరప్రసాద్'లో అతిథి పాత్రలో కనిపించనున్నారు. అలాగే 'దృశ్యం -3'తో మరోసారి థ్రిల్ పంచనున్నారు.

# దుమ్మురేపుతున్న మమ్ముట్టి సినిమా



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి నటించిన తాజా చిత్రం 'కళంకావల్' కేరళ బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తుంది. ఈ సినిమాకు జితిన్ జోస్ దర్శకత్వం వహించగా.. మమ్ముట్టి ఇందులో ప్రతినాయకుడి పాత్రలో నటించగా.. జైలర్ ఫేం వినాయకన్ కథానాయకుడిగా నటించాడు. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే రూ.50 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో మమ్ముట్టి సైకో పాత్రలో కనిపించగా.. మమ్ముక్క నటన హైలైట్ అని ప్రేక్షకులు కామెంట్లు పెడుతున్నారు. ఈ వీకెండ్ పెద్ద సినిమాలేవి బాక్సాఫీస్ వద్ద లేకపోవడంతో ఈ చిత్రం మంచి కలెక్షన్లు రాబడుతుందని సమాచారం.




# ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' రెండో సీజన్ రెడీ

భారత స్వాతంత్ర్య పోరాటం, దేశ విభజన నాటి చారిత్రక ఘట్టాలను కళ్లకు కట్టినట్లు చూపించిన ప్రముఖ వెబ్ సిరీస్ 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' తన రెండో సీజన్‌తో రాబోతుంది. నిఖిల్ అద్వానీ దర్వకత్వం వహించిన ఈ వెబ్ సిరీస్ ప్రముఖ రచయితలు డొమినిక్ లాపియర్, లారీ కాలిన్స్ రాసిన ప్రసిద్ధ పుస్తకం 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' ఆధారంగా రాబోతుంది. తాజాగా ఈ దీనికి సంబంధించిన ట్రైలర్‌తో పాటు స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం విడుదల చేసింది. రెండో సీజన్‌ని జనవరి 9 నుంచి ప్రముఖ ఓటీటీ సోనిలివ్ వేదికగా స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. రెండో సీజన్ ట్రైలర్ చూస్తుంటే.. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే దేశంలో చోటు చేసుకున్న కీలక పరిణామాలను ఈ సిరీస్ ప్రస్తావించనుంది. స్వాతంత్ర్యానంతరం భారత్ ఎదుర్కొన్న పెను సవాళ్లు, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడానికి జరిగిన భారీ పోరాటంపై దృష్టి సారించింది. ముఖ్యంగా, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి మహానాయకులు అప్పటికింకా భారతదేశంలో భాగంగా లేని రాచరిక సంస్థానాలను ఏ విధంగా విలీనం చేశారు.

# సినిమా నిర్మాణం ఎవరి ఇష్టం వారిదే

**అన్నగారు ప్రచార కార్యక్రమంలో కార్తీ**



సినిమాను తెరకెక్కించడంలో ఎలాంటి రూల్స్ లేవని నటుడు కార్తి అభిప్రాయపడ్డారు. ఆయన ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అన్నగారు వస్తారు' నలన్ కుమారస్వామి దర్శకత్వం వహించగా, డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా కార్తి పలు ఆసక్తికర విషయాలు వంచుకున్నారు. సినిమాను ఇలానే తీయాలి అని రూల్స్ ఉండవు. మనకు నచ్చినట్లు ప్రేక్షకులకు నచ్చేవిధంగా తెరకెక్కించవచ్చు. ఈ విషయంలో ఎవరి వ్యక్తిగత నిర్ణయం వారిది. ఎవరికి నచ్చినట్లు వాళ్లు రూపొందిస్తారు. ఈ విషయంలో ఎవరూ ఎవరికీ నేర్పించలేరు. మనం చిన్నప్పటి నుంచి చూసిన సినిమాల ప్రభావం మనపై ఎక్కువగా ఉంటుంది. మంచి చిత్రాలు రూపొందిస్తే ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరణ చూపిస్తారు. 'అన్నగారు వస్తారు'లో మంచి ఫైటింగ్ సీన్స్ ఉన్నాయి. అవి సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని చెప్పారు. ఇక తాను ఇండస్ట్రీకి రావడానికి ముందు అమెరికాలో వర్క్ చేసినట్లు కార్తి తెలిపారు. 'నేను అమెరికాలో మూడు సంవత్సరాలు చదువుకున్నాను. అక్కడ పార్ట్‌టైమ్ ఉద్యోగం చేసి ఇక్కడకు వచ్చాను. నేను చదువు మానేసి సినిమాల్లోకి వెళ్తాను అని చెప్పగానే అక్కడి వాళ్లందరూ షాక్ అయ్యారు. నువ్వు ఇంత మంచి స్టూడెంట్‌వి సినిమాల్లోకి ఎందుకు వెళ్లడం అన్నారు. ఆ రంగానికి వెళ్లకు కెరీర్ మొత్తం పాడైపోతుంది అన్నారు. నేను ఇండస్ట్రీకి రావడానికి మా కుటుంబం చాలా సపోర్ట్ చేసింది' అని వెల్లడించారు.

# అఖండ-2 విడుదలతో పలు సినిమాలు వాయిదా




టాలీవుడ్ మాస్ యాక్షన్ జానర్‌లో భారీ అంచనాలు సెట్ చేసిన నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'అఖండ 2: తాండవం' 12 నుంచే ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ వాయిదా పడిన తర్వాత మరింత హైప్‌ను సొంతం చేసుకుంది. చివరకు డిసెంబర్ 11 రాత్రి ప్రీమియర్ షోలు, 12 నుంచి ఫుల్ ఫ్లెడ్జ్ రిలీజ్ అని అధికారికంగా ప్రకటించడంతో, ఇప్పటికే ఆ తేదీకి షెడ్యూల్ చేసుకున్న పలు చిత్రాల విడుదల తేదీలలో మార్పులు చేసుకోక తప్పలేదు. అఖండ 2 రిలీజ్ డేట్‌ను ప్రకటించే వరకు ఇతర సినిమాలన్నీ సస్పెన్స్‌లో పడిపోయాయి. అఖండ 2..డిసెంబర్ 12కా లేదంటే , క్రిస్మస్ సీజన్‌లో విడుదలవుతుందో తెలియక ఆ సమయంలో రిలీజ్‌కి సిద్ధమైన పలు సినిమాలు తమ విడుదల తేదీలను మార్చుకోవాలా లేదా అనే సందిగ్ధతలో ఉన్నాయి. ఆ సమయంలో, బాలయ్య సినిమాపై క్లారిటీ వచ్చిన వెంటనే కొన్ని నిర్మాణ సంస్థలు తమ ప్లాన్‌లను మార్చేశాయి. డిసెంబర్ 12న రావాల్సిన రోషన్ కనకాల-సందీప్ రాజ్ కాంబినేషన్ చిత్రం 'మోగ్లీ' ఒక రోజు వెనక్కి తగ్గి డిసెంబర్ 13కి మారింది. నందు నటించిన 'సైక్ సిద్దార్థ్' అయితే ఏకంగా నూతన సంవత్సర కానుకగా జనవరి 1 న రిలీజ్‌కి సిద్ధమైంది. ఇక ఈ జాబితాలో సూపర్ స్టార్ రజినీకాంత్ చిత్రం కూడా చేరింది. రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా తెలుగు స్టేట్స్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం 'శివాజీ' ని రీరిలీజ్ చేయాలని అనుకున్నారు. కాని అఖండ 2 ప్రభావంతో ఆ చిత్రం కూడా వాయిదా పడింది. ఈ పరిణామాలు చూస్తుంటే మార్కెట్‌లో అఖండ 2 హవా ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. బాలయ్య-బోయపాటి కాంబో ఇప్పటికే బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన నేపథ్యంతో ఈ సినిమా పై అపారమైన అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ప్రశ్న ఒక్కటే వారం ఆలస్యంగా వస్తున్న అఖండ 2 ఈ భారీ హైప్‌ను నిలబెట్టుకుంటుందా? బాక్సాఫీస్ వద్ద అదే స్థాయి తాండవం చేస్తుందా? అన్నది మరో 24గంటల్లోనే తేలనుంది.



## బొంత దేవ పార్థివ దేహాన్ని సందర్శించిన పాల్వాయి వెంకట్ రెడ్డి





మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 9/అక్షరం న్యూస్ :-కాట్రపల్లి గ్రామంలోని వడ్డెర కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన బొంత యాకయ్య భార్య కీర్తిశేషులు బొంత దేవ అనే నిరుపేద మహిళ అనారోగ్యంతో ,ఉండి మంగళవారం మృతి చెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని కోరుకుంటూ వారి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పాల్వాయి వెంకట్ రెడ్డి కాట్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పాల్వాయి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బారాజు ఐలయ్య, 7 వ వార్డు సభ్యులు , చాగంటి యాదగిరి, 3 వ వార్డు సభ్యులు బొంత సంపత్,బోదాసు బిక్షపతి, మాజీ వార్డు సభ్యులు ఆంగోతు ఈరు, బోదాసు చంద్రయ్య,జాటోత్ లాల్ సింగ్, బొంత రాజశేఖర్, ఓర్సు ముత్తయ్య, తదితరులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని కోరుకుంటూ వారి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు.

## సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలి.. ఎస్పీ రోహిత్ రాజు

- **కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసు అధికారులతో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఎస్పీ.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 10 / అక్షరం న్యూస్ -

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం నాడు ఎస్పీ కార్యాలయంలో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సమస్యయ్మక వ్యక్తులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ల పరిధిలోని పంచాయతీల వారీగా ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బందోబస్తు విధులను నిర్వర్తించే అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎన్నికల నియమాలని కచ్చితంగా పాటించాలని సూచించారు.ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లను ప్రోలోపు పెట్టే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, 2టౌన్ సీఐ ప్రతాప్, జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమణా రెడ్డి, రవి, రమాదేవి, జయసింహారెడ్డి, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ లక్షణాలు మీలో కనిపిస్తున్నాయా..? అయితే కిడ్నీ వ్యాధేమో చూసుకోండి!

మన శరీరంలో ఎప్పటికప్పుడు పేరుకుపోయే వ్యర్థాలను కిడ్నీలు బయటకు పంపిస్తాయి. ఇవి రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలోని వ్యర్థాలను మూత్రం రూపంలో బయటకు పంపిస్తాయి. అయితే కొన్ని కారణాల వల్ల కిడ్నీల పనితీరు మందగిస్తుంది. దీంతో శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. దీని వల్ల ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కిడ్నీలు డ్యామేజ్ అయ్యే అవకాశాలు ఉంటాయి. సాధారణంగా కిడ్నీలు డ్యామేజ్ అవడానికి ముందే మన శరీరం పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. కిడ్నీ వ్యాధి వచ్చిన వారిలో ఈ లక్షణాలు చాలా ముందుగానే కనిపిస్తాయి. కిడ్నీ డ్యామేజ్, కిడ్నీ వ్యాధి రెండింటిలోనూ లక్షణాలు దాదాపుగా ఒకేలా ఉంటాయి. ఈ క్రమంలోనే ఆ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే దాంతో కిడ్నీలు మరింత డ్యామేజ్ అవకుండా కాపాడుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

### నిద్రలేమి..

కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే శరీరంలో పేరుకుపోయే వ్యర్థాలు బయటకు వెళ్లవు. దీంతో విష పదార్థాలు శరీరంలోనే ఉండిపోతాయి. ఈ కారణంగా మనకు నిద్ర పట్టదు. ఎవరైనా నిద్రలేమి సమస్యను ఎదుర్కొంటుంటే ఎందుకైనా మంచిది కిడ్నీలను పరీక్ష చేయించుకోవాలి. సమస్య ఉంటే వైద్యున్ని కలసి చికిత్స తీసుకోవాలి. కిడ్నీలు బాగా పనిచేస్తే మన శరీరంలో విటమిన్ డి ని అవి ఎముకల కోసం వినియోగిస్తాయి. అలా పనిచేయకపోతే ఈపీవో అనే హార్మోన్ విడుదల అవుతుంది. దీంతో ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గుతుంది. వాటి ద్వారా రక్తం కూడా సరిగ్గా అందదు. ఈ క్రమంలో తలనొప్పి వస్తుంది. పనిచేసినా, చేయకపోయినా అలసటగా ఉంటుంది.

# ప్లాస్టిక్ కు బదులు ప్రత్యామ్నాయ గుడ్డ సంచులను వాడాలి





- **నేతాజీ మార్కెంట్ లో కార్పొరేషన్ అధికారులు ప్లాస్టిక్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్: కొత్తగూడెం పట్టణంలో ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ చర్యల్లో భాగంగా కొత్తగూడెం కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ అహమ్మద్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ కె. వీరభద్ర చారి ఆధ్వర్యంలో నేతాజీ మార్కెట్‌లో ప్లాస్టిక్ వినియోగం పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా 120 మైక్రోన్స్ కన్నా తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ లను సీజ్ చేసి, సంబంధిత వ్యాపారులపై ఐదు వేల వరకు జరిమానా విధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్పెక్టర్ అహమ్మద్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలైన గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత కొత్తగూడెం నిర్మాణంలో అందరూ భాగస్వాములు అవ్వాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రమణయ్య, నవీన్, లక్ష్మణ్, రవి, శ్రీహరి, రామారావు, వరప్రసాద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 10 / అక్షరం న్యూస్ -

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రఘురామ రెడ్డి గార్ల ఆశీషులతో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీచేయుచున్న భూక్యా శ్రీదేవి దన్ బాద్ పంచాయతీ కత్తెర గుర్తు, 4 ఇంక్లైన్ అభ్యర్థి బానోత్ సోని బ్యాట్ గుర్తు 3ఇంక్లైన్ అభ్యర్థి ఈసం ప్రవళిక గుర్తు కత్తెర వీరి గెలుపు కేజీఎం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరించడం జరిగినది. అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను ,వార్డ్ సభులను గెలిపించినట్లయితే రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో గ్రామ పంచాయితీ లు అభివృద్ధి చెందుతాయని గ్రామ పంచాయితీ ఓటర్లకు వారు వివరించడం జరిగినది. ఈ ప్రచార కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మరియు వివిధ వార్డుల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ కార్యమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## టూత్‌బ్రష్‌ల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన విషయాలివే..!

అందమైన దంతాల వరుస కావాలన్నా.. దంతాలు మిల మిలలాడుతూ మెరవాలన్నా.. ఎవరైనా ఏం చేయాలి? దంతాలను సరిగ్గా తోమాలి. శుభ్రం చేసుకోవాలి. అంతే..! కానీ ప్రపంచ వ్యాప్తంగా దాదాపు అధిక శాతం మంది దంతాలను సరిగ్గా తోమడం లేదట. నిత్యం రెండు సార్లు దంతధావనం చేయాలని డెంటిస్టులు చెబుతున్నా, కనీసం ఒక్కసారి తోమినప్పుడు కూడా దంతాలను ఎవరూ సరిగ్గా శుభ్రం చేసుకోవడం లేదట. దీని వల్ల అనేక దంత సమస్యల బారిన పడాల్సి వస్తుందని వారు అంటున్నారు. ఈ క్రమంలో దంత సంరక్షణ కోసం ఉపయోగించే టూత్‌బ్రష్ పట్ల కూడా కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.


### సాఫ్ట్ బ్రిజిల్స్ ఉంటేనే..

సాఫ్ట్ బ్రిజిల్స్ ఉన్న టూత్ బ్రష్‌లను మాత్రమే వాడాలి. ఎందుకంటే హార్డ్ బ్రిజిల్స్ దంతాలకు, చిగుళ్లకు హాని కలిగిస్తాయి. కాబట్టి సాఫ్ట్, అల్ట్రా సాఫ్ట్ అని రాసి ఉన్న టూత్‌బ్రష్‌లను మాత్రమే వాడాలి. కనీసం 3, 4 నెలలకోసారి అయినా టూత్ బ్రష్‌లను మార్చాలి. లేదంటే వాటిలో బాక్టీరియా పెరిగిపోయి అవి నేరుగా మన జీర్ణాశయంలోకి వెళ్లి ఇతర అనారోగ్య సమస్యలను కలిగిస్తాయి. అయితే ఫ్లూ జ్వరం, దగ్గు, జలుబు వంటివి వచ్చినప్పుడు కూడా టూత్‌బ్రష్‌లను మార్చాలి. ఎందుకంటే అవి తగ్గాక కూడా బాక్టీరియా ఆ బ్రష్‌లలో అలాగే ఉంటుంది. దీంతో మళ్లీ మనకు ఆ అనారోగ్యాలు కలిగేందుకు అవకాశం ఉంటుంది. చాలా మందికి టూత్‌బ్రష్‌లను బాత్‌రూంలలో పెట్టడం అలవాటు. అయితే ఆ అలవాటును ఇప్పుడైనా మానండి. ఎందుకంటే బాత్‌రూంలలో ఉండే హానికరమైన బాక్టీరియా మన టూత్‌బ్రష్‌ల పైకి సులభంగా చేరుతుంది. దీని వల్ల కూడా మన ఆరోగ్యం చెడిపోయేందుకు అవకాశం ఉంటుంది. కాబట్టి వాష్‌రూంలలో టూత్‌బ్రష్‌లను ఉంచకూడదు.

# అధునాతన గూగుల్ ఏఐ ఫీచర్లు.. తక్కువ రుసుముకే.. ఏఐ ప్లస్ సేవలను లాంచ్ చేసిన గూగుల్..

డిసెంబర్ 10, ( అక్షరం న్యూస్ -

టెక్ దిగ్గజ సంస్థ గూగుల్ ఇప్పటికే జెమిని, నానో బనానా పేరిట ప్రపంచ వ్యాప్తంగా ఏఐ సేవలను అందిస్తున్న విషయం విదితమే. ఈ సేవలు ప్రస్తుతం భారత్‌లోనూ అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ సేవలకు చెందిన బేసిక్ ఫీచర్లను వాడుకోవాలంటే ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. కానీ అడ్వాన్స్‌డ్ ఫీచర్లను ఉపయోగించుకోవాలంటే మాత్రం నెలకు దాదాపుగా రూ.2వేల వరకు చెల్లించాల్సి వచ్చేది. అయితే ఈ రుసుము మరీ అధికంగా ఉండడంతో పెద్ద ఎత్తున యూజర్లు కేవలం ఒక నెల ట్రయల్ ను మాత్రమే వాడుకుంటున్నారు. తరువాత గూగుల్ ఏఐ ప్రొ సేవలను పొందడం లేదు. దీన్ని గమనించిన గూగుల్ మరింత మంది యూజర్లకు తమ సేవలను అందించేందుకు గాను ఓ నూతన ప్లాన్‌ను కేవలం భారత యూజర్ల కోసమే లాంచ్ చేసింది. గూగుల్ ఏఐ ప్లస్ పేరిట ఓ నూతన ప్లాన్‌ను ప్రవేశపెట్టారు.




### నెలకు చార్జి ఎంతంటే..?

గూగుల్ ఏఐ ప్లస్ ప్లాన్‌ను ముందుగా గత సెప్టెంబర్ నెలలో ఇండోనేషియాలో ప్రారంభించారు. అక్కడ విజయవంతం కావడంతో భారత యూజర్ల కోసం ప్రత్యేకంగా ఈ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ ప్లాన్‌లో భాగంగా యూజర్లు నెలకు రూ.399 చెల్లించాల్సి ఉంటుంది. దీంతో గూగుల్ ఏఐ ప్లస్ ఫీచర్లను పొందవచ్చు. అయితే గూగుల్ ఏఐ టూల్స్‌కు మొదటిసారిగా సబ్‌స్క్రిప్షన్ తీసుకునే వారికి మాత్రం ఈ ప్లాన్‌ను నెలకు రూ.199 కే మొదటి 6 నెలల పాటు అందిస్తున్నారు. కనుక యూజర్లు ఇప్పటి వరకు గూగుల్ ఏఐ టూల్స్ కు సబ్‌స్క్రిప్షన్ ను తీసుకోకపోతే ఈ ఆఫర్ కింద నెలకు కేవలం రూ.199కే మొదటి 6 నెలల పాటు గూగుల్ ఏఐ ప్లస్ ప్లాన్‌ను ఎంచక్కా ఉపయోగించుకోవచ్చు. ఇక ఈ ప్లాన్‌లో భాగంగా పలు ఫీచర్లను యూజర్లకు అందిస్తున్నారు.

### 200 జీబీ క్లౌడ్ స్టోరేజ్..

గూగుల్ ఏఐ ప్లస్ ప్లాన్‌లో భాగంగా యూజర్లు గూగుల్‌కు చెందిన అడ్వాన్స్‌డ్ ఏఐ టూల్స్‌ను ఉపయోగించుకోవచ్చు. జెమిని 3 ప్రొ లేటెస్ట్ మోడల్‌ను జెమిని యాప్‌లో వాడుకోవచ్చు. అలాగే ఇమేజ్ ఎడిటింగ్ లేదా క్రియేషన్ కోసం అధునాతన నానో బనానా ప్రొ సేవలను వాడుకోవచ్చు. అదేవిధంగా పనిచేసే ఉద్యోగులు తమ గూగుల్ అకౌంటలోని జీమెయిల్, డాక్స్ వంటి గూగుల్ యాప్‌లలో ఏఐ టూల్స్‌ను ఇంటిగ్రేట్ చేసి ఉపయోగించవచ్చు. దీంతో పని చాలా సులభతరం అవుతుంది. అలాగే డీప్ రీసెర్చ్ కోసం నోట్‌బుక్ ఎల్ఎం టూల్‌ను సైతం ఈ ప్లాన్‌లో భాగంగా పొందవచ్చు. ఇక ఈ ప్లాన్ తీసుకున్న యూజర్లకు 200 జీబీ క్లౌడ్ స్టోరేజ్ స్పేస్ ఉచితంగా లభిస్తుంది. దీన్ని గూగుల్ సేవలు అన్నింటిలోనూ వాడుకోవచ్చు. జీమెయిల్, ఫొటోలు, డ్రైవ్ వంటి యాప్స్‌కు ఈ స్టోరేజ్ షేర్ అవుతుంది.

ఇక గూగుల్ ఏఐ ప్లస్ ప్లాన్‌ను స్టాండర్డ్ ప్లాన్‌గా అందిస్తున్నారు. కానీ దీన్ని యూజర్లు తమ ఫ్యామిలీ మెంబర్లు ఐదు మందితో షేర్ చేసుకోవచ్చు. దీంతో ఆ స్టోరేజ్ స్పేస్ వారికి కూడా షేర్ అవుతుంది. ఇలా గూగుల్ ఏఐ ప్లస్ ప్లాన్‌ను యూజర్లు ఉపయోగించుకోవచ్చు.

# రెండో స్థానానికి విరాట్ కోహ్లీ



### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ విడుదల

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా రిలీజ్ చేసిన వన్డే ర్యాంకింగ్స్?లో టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ రెండో స్థానానికి దూసుకెళ్లాడు. రీసెంట్?గా సౌతాఫ్రికా సిరీస్?లో సత్తా చాటడంతో విరాట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం అతడు 773 రేటింగ్స్?తో రెండో స్థానంలో ఉన్నాడు. భారత స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ అగ్రస్థానం నిలబెట్టుకున్నాడు. అతడు 781 రేటింగ్ పాయింట్లతో టాప్?లో కొనసాగుతున్నాడు. వన్డే ర్యాకింగ్స్?లో టాప్ - 2 స్థానాల్లో టీమ్ఇండియా బ్యాటర్లే ఉండడం విశేషం.టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేసిన భారత సీనియర్ బ్యాటర్లు కోహిత్, విరాట్ వన్డేల్లోనే కొనసాగుతున్నారు. 2027 వరల్డ్?కప్?లో ఆడడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ ఇద్దరు స్టార్లు ప్రస్తుతం అత్యుత్తమ ఫామ్? కనబరుస్తున్నారు. టీమ్ఇండియా ఆడిన గత రెండు సిరీస్?ల్లో ఈ ఇద్దరే టాప్ స్కోరర్లుగా నిలిచారు. ఆక్టోబర్?లో ఆసీస్? సిరీస్?లో రోహిత్ శర్మ, ఇటీవల ముగిసిన సౌతాఫ్రికా సిరీస్?లో విరాట్ కోహ్లీ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్?' లుగా నిలిచారు. దీంతో లేటెస్ట్ ర్యాంకింగ్స్?లో టాప్ 2 స్థానాల్లో కొనసాగుతున్నారు.అక్టోబర్ నెలలో ఆసీస్?తో జరిగిన వన్డే సిరీస్?లో రోహిత్ శర్మ ఆకట్టుకున్నాడు. దాదాపు ఏడు నెలల తర్వాత ఈ సిరీస్?తోనే ఇంటర్నేషనల్ క్రికెట్?లోకి రీ ఎంట్రీ ఇచ్చాడు. తొలి మ్యాచ్?లో విఫలమైనా, తర్వాత రెండు వన్డేల్లోనూ హిట్?మ్యాన్ తనదైన ఆటలో అలరించాడు. అడిలైడ్‌లో 73 పరుగులతో ఆకట్టుకున్న రోహిత్, సిడ్నీ వన్డేలో (121లిపరుగులు ) సెంచరీతో అదరగొట్టాడు. మొత్తం సిరీస్?లో 202 పరుగులు బాదాడు.ఇటీవల ముగిసిన సౌతాఫ్రికా సిరీస్?లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. మూడు మ్యాచ్?ల్లోనూ రాణించాడు. ఇందులో 2 సెంచరీలు, 1 హాఫ్ సెంచరీ ఉండడం విశేషం. 151 యావరేజ్?తో విరాట్ 302 పరుగులు చేశాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ దక్కింది. వన్డే కెరీర్?లో విరాట్?కు ఇది 12వ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్. ఈ క్రమంలో శ్రీలంక మాజీ క్రికెటర్ సనత్ జయసూర్య (11)ను అధిగమించాడు. ఈ లిస్ట్?లో సచిన్ తెందూల్కర్ (15) తర్వాతి స్థానంలో కొనసాగుతున్నాడు.ఇక బౌలింగ్ విభాగంలో స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. 655 రేటింగ్ పాయింట్లతో కుల్దీప్ వన్డే బౌలింగ్ ర్యాకింగ్స్?లో ప్రస్తుతం మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. 710 రేటింగ్స్?తో అఫ్గానిస్థాన్ బౌలర్ రషీద్ ఖాన్ టాప్?లో ఉండగా, ఇంగ్లాండ్ పేసర్ జోఫ్రా ఆర్చర్ (670 రేటింగ్స్?) రెండో ప్లేస్?లో ఉన్నారు. ఆల్?రౌండర్ల జాబితాలో అఫ్గాన్ క్రికెటర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ (334 రేటింగ్స్) టాప్?లో ఉన్నాడు.

## టీ20 క్రికెట్‌లో మోహిత్ అహ్లావత్ విధ్వంసం

క్రికెట్ ప్రపంచంలో, ముఖ్యంగా టీ20 ఫార్మాట్‌లో పరుగుల వరద పారడం మనం చూస్తూనే ఉంటాం. కానీ, తాజాగా జరిగిన ఒక మ్యాచ్‌లో నమోదైన గణాంకాలు చూస్తే క్రీడాభిమానులు ఆశ్చర్యంతో నోరెళ్లబెట్టాల్సిందే. ఎందుకంటే, ఆ మ్యాచ్‌లో 20 ఓవర్లలో ఒక జట్టు ఏకంగా 416 పరుగులు చేసింది. అంతకంటే మరో విశేషం ఏమిటంటే, ఈ మ్యాచ్‌లో ఒకే ఒక్క బ్యాటర్ 300 పరుగుల మైలురాయిని దాటేయడం గమనార్హం.ఇప్పుడు చెప్పబోయే ఆటగాడు భారతదేశానికి చెందినవాడు. అతను టీ20 క్రికెట్‌లోనే 300 పరుగులు చేశాడు. భారత బ్యాట్స్‌మన్ మోహిత్ అహ్లావత్ 2017లో జరిగిన టీ20 మ్యాచ్‌లో ట్రిపుల్ సెంచరీ సాధించాడు. ఆ మ్యాచ్‌లో అతను టీ20 క్రికెట్‌లో విధ్వంసం సృష్టించాడు. 39 సిక్సర్లు, 14 ఫోర్లు బాదాడు. ఈ మ్యాచ్‌లో బౌలర్లు భారత బ్యాటర్ ముందు తేలిపోయారు. మావి %శ×% వర్సెస్ ఫ్రెండ్స్ 11 మధ్య జరిగిన మ్యాచ్‌లో ఈ అద్భుతం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో, 21 ఏళ్ల మోహిత్ అహ్లావత్ ట్రిపుల్ సెంచరీ సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ టీ20 మ్యాచ్ ఢిల్లీలో జరిగిన స్థానిక క్రికెట్ టోర్నమెంట్‌లో జరిగింది. ఫ్రెండ్స్ 11తో జరిగిన మ్యాచ్‌లో మోహిత్ అహ్లావత్ 72 బంతుల్లో 300 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో, మోహిత్ అహ్లావత్ కేవలం సిక్సర్ల ద్వారానే 234 పరుగులు చేశాడు. 56 పరుగులు ఫోర్ల ద్వారా వచ్చాయి. అంటే, తన పరుగులలో ఎక్కువ భాగం సిక్సర్ల ద్వారానే సాధించాడు. మావి ఎలెవెన్ ఈ %ు%20 మ్యాచ్‌లో 20 ఓవర్లలో 416 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా ఫ్రెండ్స్



11 జట్టు 216 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ఆ జట్టు ఘోర పరాజయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. రికార్డు సృష్టించిన టీ20 క్రికెట్ ఆటగాడు మోహిత్ అహ్లావత్ గురించి మాట్లాడితే, అతను భారత జట్టు స్టార్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్‌తో కలిసి రంజీ ట్రోఫీలో ఆడాడు. పంత్ కంటే ముందు రంజీ ట్రోఫీలో ఆడే అవకాశం అతనికి లభించింది. కానీ, అతని కెరీర్ ముందుకు సాగలేదు. ఆర్థిక పరిమితులు దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. గతంలో, టీ20 క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ (175లి ఐపీఎల్‌లో) పేరిట ఉండేది. అంతర్జాతీయ టీ20లలో ఆరోన్ ఫించ్ (172) పేరిట ఉంది. అలాగే, ఇటీవలే నేపాల్ జట్టు అంతర్జాతీయ టీ20లో 314 పరుగులు చేసి రికార్డు సృష్టించింది.

# ఆర్‌సీబీ షార్ట్‌లిస్ట్ సిద్ధం




డిఫెండింగ్ ఛాంపియన్‌లైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, విరాట్ కోహ్లీ, ఫిల్ సాల్ట్, జోష్ హాజిల్‌వుడ్, కెప్టెన్ రజత్ పాటిదార్ వంటి స్టార్లతో కూడిన 17 మంది ఆటగాళ్ల స్థిరమైన కోర్‌తో ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ-వేలంలోకి ప్రవేశిస్తోంది. ఛాంపియన్‌షిప్ హోదాను కాపాడుకోవడానికి చిన్నపాటి, నిర్దిష్టమైన ఖాళీలను భర్తీ చేయడమే వ్యూహంగా వేలంలోకి దిగనుంది. విదేశీ ఆల్ రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, పేసర్ లుంగి ఎన్‌గిడిల విడుదలతో ఏర్పడిన ఎనిమిది ఖాళీలను (రెండు విదేశీ స్థానాలతో సహా) భర్తీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రూ. 16.40 కోట్లను ఖర్చు చేయనుంది. జోష్ హాజిల్‌వుడ్, నువాన్ తుషారాలతో పేస్ ఎటాక్‌లో డెప్త్ ఉన్నప్పటికీ, హాజిల్‌వుడ్ పనిభారం నిర్వహణ, తుషారాకు తగినంత అనుభవం లేకపోవడం వల్ల, వారితో భాగస్వామిగా ఉండటానికి లేదా రొటేట్ చేయడానికి అధిక ప్రభావం చూపే, ప్రపంచ స్థాయి పేస్ బౌలర్ అవసరం. ఇది అత్యంత కీలకమైన విదేశీ ప్లేయర్ అవసరాన్ని సూచిస్తుంది. ఢిల్లీ క్యాపిటల్స్ విడుదల చేసిన అన్రిచ్ నోర్జే ఇందుకు సరిగ్గా సరిపోతాడు. అతను పవర్ ప్లే, మిడిల్ ఓవర్లలో 145ం కిమీ/గం వేగంతోపాటు దూకుడును అందిస్తాడు. ఇది బెంగళూరులోని ఫ్లాట్ పిచ్‌లపై విలువైన ఆస్తిగా మారనుంది. దక్షిణాఫ్రికాకు చెందిన మరో ఆప్షన్ గెరాల్డ్ కోయెట్జీ (గుజరాత్ విడుదల చేసింది). అతను హాజిల్‌వుడ్‌కు దీర్ఘకాలిక బ్యాకప్‌గా పనిచేయడానికి విలువైన ఎంపిక. డెత్ ఓవర్లలో స్పెషలిస్ట్‌గా నిరూపించుకున్న ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తిరిగి తీసుకురావాలని కూడా భావించవచ్చు. టాప్-ఆర్డర్ పటిష్టంగా ఉంది. కానీ ఫ్రాంచైజీకి స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొని, మిడిల్ ఆర్డర్‌లో గేమ్‌లను ముగించగల నాణ్యమైన భారతీయ బ్యాటర్ అవసరం. పరిమిత విదేశీ స్లాట్‌లతో సౌలభ్యాన్ని అనుమతించడానికి ఇది కీలక దృష్టిగా మిగిలిపోయింది. వెంకటేష్ అయ్యర్ వారి ప్రధాన లక్ష్యం. అతను ఎడమచేతి వాటం పవర్, 3 లేదా 4వ స్థానంలో బ్యాటింగ్ చేసే సామర్థ్యం, ఉపయోగకరమైన పేస్ బౌలింగ్‌ను అందిస్తాడు. మరింత వాస్తవిక, బడ్జెట్‌కు అనుకూలమైన లక్ష్యం మహిపాల్ లోమ్రోర్. అతను మిడిల్ ఆర్డర్‌తోపాటు లెగ్-స్పిన్‌ను సంధించగల ఎడమచేతి వాటం భారతీయ ఆల్ రౌండర్. ఫ్రాంచైజీ పృథ్వీ షా వైపు కూడా చూడవచ్చు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మల స్పిన్ ద్వయాన్ని అట్టిపెట్టుకున్నప్పటికీ, 2025లో నిజమైన, అధిక ప్రభావం చూపే వికెట్లు తీసే స్పిన్నర్ లేరు. దీనిని పరిష్కరించడానికి, వారు ఎలైట్ (అత్యుత్తమ) ఆప్షన్ కోసం ప్రయత్నిస్తారని భావిస్తున్నారు. రవి బిష్ణోయ్కి డిల్ ఓవర్లలో వికెట్లు తీసే ముప్పును ఎక్కువగా కలిగి ఉంటాడు. ఇది జట్టుకు భారీ అప్‌గ్రేడ్ అవుతుంది. వనిందు హసరంగా తో పునఃకలయిక కూడా సాధ్యమే. లియామ్ లివింగ్‌స్టోన్ విడుదలతో ఒక బహుముఖ విదేశీ బ్యాటింగ్ ఆల్ రౌండర్ కోసం చిన్న ఖాళీని మిగిల్చింది. మైఖేల్ బ్రేస్‌వెల్ ఈ అవసరానికి సరిగ్గా సరిపోతాడు. అతను మిడిల్ ఆర్డర్‌లో ఎడమచేతి వాటం బ్యాటింగ్, పొదుపుగా ఉండే ఆఫ్-స్పిన్‌ను అందిస్తాడు. దీని వలన అతను కృనాల్ పాండ్యాకు అనుబంధంగా ఉండటానికి అనువైన రొటేషనల్ ప్లేయర్‌గా మారుతాడు.



## జనావాసాల్లో చిరుత దాడి..దాడిలో ఏడుగురికి గాయాలు

ముంబై,డిసెంబర్10 మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగరంలో బుధవారం చిరుత సంచారం కలకలానికి దారి తీసింది. శివ్‌నగర్ ప్రాంతంలో జనావాసాల్లోకి చిరుత దూసుకురావడంతో స్థానికులు కంగారు పడిపోయారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ ఘటనలో సుమారు ఏడుగురు గాయపడ్డారు. అయితే, ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు ఉదయం 7.30 గంటలకు చిరుత సంచారం గురించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిందని హానరరీ వైల్డ్‌లైఫ్ వార్డెన్ అధికారి మీడియాకు తెలిపారు. దీంతో, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆదేశాల మేరకు రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్.. ట్రాన్సిట్ ట్రీట్‌మెంట్ సెంటర్ బృందాన్ని ఘటనా స్థలానికి పంపించారు. ఉదయం 9.30 గంటల సమయంలో రంగంలోకి దిగిన సిబ్బంది చిరుతకు మత్తు మందు ఇచ్చి బంధించారు. గంటసేపట్లో ఈ ఆపరేషన్ పూర్తయ్యింది. అటవీ శాఖ సిబ్బంది చిరుతను ట్రాన్సిట్ ట్రీట్‌మెంట్ కేంద్రానికి తరలించారు. అది మగ చిరుత అని, సుమారు మూడేళ్ల వయసు ఉంటుందని తెలిపారు.ఇక ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. జనావాసాల మధ్యకు వచ్చిన చిరుత భవంతుల మధ్య దూకుతూ ఇబ్బంది పడింది.


## ఐపీఎల్ నుంచి ఐదుగురు స్టార్ దిగ్గజాలు ఔట్



ఐపీఎల్ 2026 కోసం జోరుగా సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. అయితే ఈసారి టోర్నమెంట్ కు కొంతమంది దిగ్గజ ఆటగాళ్లు దూరం అయ్యారు. డిసెంబర్ 16 న అబుదాబిలో జరగబోయే మినీ వేలం దగ్గర పడుతున్న కొద్దీ, పలువురు స్టార్ ఆటగాళ్లు ఈ సీజన్ నుంచి తాము తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. వీరిలో కొంతమంది ఆటగాళ్లు ఇతర లీగ్‌లను ఎంచుకోగా మరికొందరు రిటైర్మెంట్ లేదా బ్రేక్ తీసుకునే మార్గాన్ని ఎంచుకున్నారు. ఐపీఎల్ చరిత్రలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఈ ఆటగాళ్ల నిర్ణయాలు అభిమానులను ఆశ్చర్యపరిచాయి.ఇంగ్లాండ్‌కు చెందిన సీనియర్ ఆల్‌రౌండర్ మోయిన్ అలీ ఐపీఎల్ 2026 లో ఆడకూడదని నిర్ణయించుకుని, బదులుగా పాకిస్తాన్ సూపర్ లీగ్ వైపు మొగ్గు చూపారు. సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని ఆయన ధృవీకరించారు. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడిన ఆయన గత సీజన్ అంతగా బాగా ఆడకపోయినా, మోయిన్ ఆల్‌రౌండ్ సామర్థ్యాలకు మంచి గుర్తింపు ఉంది. ఐపీఎల్‌లో 73 మ్యాచ్‌లు ఆడిన ఆయన 1167 పరుగులు చేసి, 41 వికెట్లు పడగొట్టారు. దక్షిణాఫ్రికా దిగ్గజం ఫాఫ్ డు ప్లెసిస్ కూడా పీఎస్‌ఎల్కు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఐపీఎల్ తనకు సంవత్సరాలుగా గుర్తింపు మరియు గౌరవాన్ని ఇచ్చిందని, అయితే ఈ నిర్ణయం తీసుకోవడం తనకు చాలా కష్టమైందని ఆయన సందేశంలో పేర్కొన్నారు. చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ జట్ల తరపున అద్భుతంగా రాణించిన ఫాఫ్, ఐపీఎల్‌లో మొత్తం 4773 పరుగులు చేసి, ఎప్పుడూ నమ్మదగిన బ్యాట్స్‌మన్‌గా ఉన్నారు.ఆస్ట్రేలియాకు చెందిన విధ్వంసకర ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఎలాంటి కారణం చెప్పకుండానే ఐపీఎల్ 2026 వేలం నుంచి తన పేరును ఉపసంహరించుకున్నారు. గత రెండు సీజన్లలో ఆయన ప్రదర్శన చాలా పేలవంగా ఉంది, 15 ఇన్నింగ్స్‌లలో కేవలం 100 పరుగులు మాత్రమే చేయగలిగారు. అయితే, ఆయన ఐపీఎల్ అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. మ్యాక్స్‌వెల్ ఐపీఎల్‌లో అత్యంత వినోదాత్మక విదేశీ ఆటగాళ్లలో ఒకరు . కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ ఐపీఎల్ నుంచి అధికారికంగా రిటైర్మెంట్ ప్రకటించారు. ఆయన ఇకపై కేకేఆర్ కుటుంబంతో పవర్ కోచ్ గా కొనసాగుతానని చెప్పారు. రస్సెల్ ఐపీఎల్‌లో అత్యంత ప్రమాదకరమైన ఆటగాళ్లలో ఒకరు. 140 మ్యాచ్‌లలో 2651 పరుగులు, 123 వికెట్లు %-% ఈ గణాంకాలు ఆయన పవర్ తెలియజేస్తాయి. భారత దేశపు గొప్ప ఆఫ్-స్పిన్నర్లలో ఒకరైన రవిచంద్రన్ అశ్విన్ కూడా ఐపీఎల్ కెరీర్‌కు ముగింపు పలికారు. ఆగస్టు 2025 లో ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన ఆయన, 187 వికెట్లతో ఐపీఎల్ చరిత్రలో టాప్-5 బౌలర్లలో ఒకరిగా ఉన్నారు. 2010, 2011 లో చెన్నై సూపర్ కింగ్స్ టైటిల్ విజయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర టీ20 లీగ్‌లలో ఆడతానని ఆయన స్పష్టం చేశారు.

## టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధం

### నేడు న్యూ ఛండీగడ్ వేదికగా రెండో టీ20



సౌతాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌లో శుభారంభం చేసిన టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. న్యూ ఛండీగడ్ వేదికగా గురువారం రాత్రి 7.30 గంటలకు ప్రారంభమయ్యే రెండో టీ20లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. కటక్ వేదికగా జరిగిన తొలి టీ20లో టీమిండియా పూర్తి ఆధిపత్యం చెలాయించింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో సత్తా చాటి 101 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. రెండో టీ20లోనూ అదే జోరును కొనసాగించాలని టీమిండి యా భావిస్తోంది. మరోవైపు చెత్త బ్యాటింగ్‌తో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న సౌతాఫ్రికా.. రెండో టీ20లోనైనా గట్టి పోటీనివ్వాలనే పట్టుదలతో ఉంది. దాంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.తొలి టీ20 విజయంతో టీమిండియా కాంబినేషన్‌లో మార్పులు జరిగే అవకాశం లేదు. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. గాయం నుంచి కోలుకొని బరిలోకి దిగిన శుభ్‌మన్ గిల్ తీవ్రంగా నిరాశపర్చాడు. వన్డే, టెస్ట్‌ల్లో సత్తా చాటుతున్న గిల్.. టీ20ల్లో మాత్రం ఆశించిన రీతిలో రాణించలేకపోతున్నాడు. తొలి మ్యాచ్‌లో 4 పరుగులే చేసి వెనుదిరిగాడు.రెండో టీ20లోనైనా అతను సత్తా చాటాలి. లేదంటే అతనిపై విమర్శలు ఎక్కువవుతాయి. ఫస్ట్ డౌన్‌లో ఆడిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా తీవ్రంగా నిరాశపర్చాడు. ఈ ఏడాది సూర్య ఒక్క మ్యాచ్‌లో కూడా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. గత 15 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ లేదు. కనీసం రెండో టీ20లోనైనా సూర్య సత్తా చాటాలి. తిలక్ వర్మ, అక్షర్ పటేల్, శివమ్ దూబేలు కూడా బ్యాట్ ఝులిపించాల్సి ఉంది. తొలి టీ20లో హార్దిక్ పాండ్యా మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన కనబర్చాడు. అతను అదే జోరు కొనసాగించాల్సి ఉంది. చివర్లో తనదైన శైలిలో ఫినిష్ ఇచ్చేందుకు జితేష్ సిద్ధంగా ఉన్నాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తికి తిరుగులేదు.జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లు కూడా సత్తా చాటుతున్నారు. ఈ క్రమంలోనే తుది జట్టులో మార్పులు జరిగే అవకాశం కనిపించడం లేదు. దాంతో హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, సంజూ శాంసన్, కుల్దీప్ యాదవ్‌లకు మరోసారి నిరాశే ఎదురవ్వనుంది.

భారత్ తుది జట్టు(అంచనా)

శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ/సంజూ శాంసన్, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్/అర్ష్‌దీప్ సింగ్

## శాంతియుత ఎన్నికలే లక్ష్యం

- **డీసీపీ బి. రామ్ రెడ్డి**



పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 20 అక్షరం న్యూస్‌బీ

మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, మంథని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ....పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జ్ లు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్ , స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు, ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా పెట్టాలని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి. చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ బి. రాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీపీ రాత పరీక్షను వాయిదా వేయాలి

- **తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు.**

కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 10/అక్షర న్యూస్:



పంచాయతీ ఎన్నికల రోజే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) రాత పరీక్ష వున్నందున ఆ పరీక్ష ను వాయిదా వేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పై కారణంగా వేలాది మంది గ్రామీణ ప్రాంత అడ్వకేట్లు అయితే ఓటుకు లేదంటే ఏపీపీ రాత పరీక్షలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు.ఈనెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి.అదే రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తోందని ఆయన అన్నారు.ఏపీపీ రాత పరీక్షా కేంద్రాలను కేవలం హైదరాబాద్ లోనే నిర్వహిస్తుండటంతో వేలాది మంది గ్రామీణ ప్రాంతాల న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని, ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పించిన (ఆర్టికల్ 326) రాజ్యాంగపు హక్కు అంతే కాకుండా ప్రాథమిక హక్కు అయినటువంటి భావ ప్రకటనా స్వేచ్ఛలో( 19(1)(ఏ)) భాగంగా అంతర్లీనంగా ఇమిడి వుందని ఆయన వివరించారు. కావున న్యాయం కోసం పోరాడే న్యాయవాదుల సమస్య పట్ల వెంటనే స్పందించి %ూూ% రాత పరీక్షను వాయిదా వేసి న్యాయవాదులు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు పునరాలోచన చేయాలని ముక్కెర రాజు కోరారు.

## ఎలక్షన్ రోజున యజమాన్యం కార్మికులకు సెలవులు ఇవ్వాలి

- **కార్మికులకు సెలవు ఇవ్వకుంటే సంస్థ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.**
- **హుజురాబాద్ లేబర్ ఆఫీసర్ చందన**

కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:



హుజురాబాద్ డివిజన్ లోని అన్ని మండలాలలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దఫాలుగా ఈనెల 11 ,14, 17 న జరగనున్న నేపథ్యంలో హుజరాబాద్ డివిజన్ లోని దుకాణములు , సంస్థలు, ఫ్యాక్టరీలు, వ్యాపార, వాణిజ్య సంస్థల లో పనిచేసే కార్మికులందరికీ వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని హుజురాబాద్ లేబర్ ఆఫీసర్ చందన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా సంస్థల, వాణిజ్య, వ్యాపార సంస్థల, ఫ్యాక్టరీల యజమానులందరు. ఈ విషయాన్ని గమనించి తప్పకుండా కార్మికులందరికీ సెలవు ప్రకటించాలని ఆమె తెలిపారు.మీకు సంబంధిత మండలాలలో, మీ సంస్థలలో పనిచేసే కార్మికులకు దుకాణములు, సంస్థల చట్టం 1988, సెక్షన్(13) ప్రకారము వేతనంతో కూడిన (1) రోజు సెలవును మంజూరు చేయాలన్నారు.ఇట్టి ఉత్తర్వులను ఎవరైనా యజమానులు ఉల్లంఘించినచో దుకాణములు , సంస్థల చట్టం 1988, ప్రకారం తగు చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపు ఎవరు ఆపలేరు...






- **సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి, తేలపుట్ట శ్రీదేవి...**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గెలిపిస్తాయని నూతనకల్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి తేలపుట్ట శ్రీదేవి అన్నారు, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘవ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆశీస్సులతో, గ్రామ నాయకులు అడపా అనిల్, గణేశుల రవి, కళ్యాణపు వెంకటయ్య, ఆధ్వర్యంలో సర్పంచ్ అభ్యర్థిగా ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్నాను కనుక గ్రామ ప్రజలందరూ కూడా మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించవలసినదిగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామంలోని సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు, పథకాలే నన్ను గెలిపిస్తాయని తేలపుట్ట శ్రీదేవి అన్నారు.

# గ్రామాల్లో శాంతిభద్రతలే ప్రాధాన్యం

- **శాంతి భద్రతలకు ఎవరు ఆటంకం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.**

జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్

కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 10/అక్షరం న్యూస్: స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలే ప్రాధాన్యం శాంతి భద్రతలకు ఎవరు ఆటంకం కలిగించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సిపి ఆదేశాల మేరకు మండలంలోని విల్లాసాగర్



వావిలాల గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు శాంతియుత వాతావరణం లో తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదు అని గ్రామాల్లో ప్రజలకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన సహించేది లేదని అన్నారు. అనంతరం గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి, గ్రామ పురవీధులగుంట ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి టి సి ఫోర్స్, సబ్ ఇన్స్పెక్టర్లు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# కొణిజర్ల, వైరా పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు..







- **అడిషనల్ డీసీపీ లా అర్డర్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్డి/సెంబర్ 10 (అక్షరంన్యూస్)

గురువారం జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఖచ్చితమైన ప్రణాళికతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు అడిషనల్ డీసీపీ లా అర్డర్ ప్రసాద్ రావు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కొణిజర్ల, వైరా మండలాల గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ బందోబస్తు, రూట్ మొబైల్ బందోబస్త్, పోలింగ్ స్టేషన్ బందోబస్త్ సిబ్బంది యొక్క విధివిధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లతో ఏ చిన్న సంఘటనకు అస్కారం లేకుండా ఏర్పాటు చేసిన బందోబస్త్ నేపథ్యంలో పోలీస్ సిబ్బందికి అప్పగించిన భాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికల బందోబస్త్ ను విజయవంతం చేయాలని సూచించారు.



### శాంతి భద్రతల దృశ్య

ఎన్నికల ఫలితాలు వెల్లడించిన అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేదని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ని ప్రతి ఒక్కరూఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి సిఐ వెంకట ప్రసాద్ పాల్గొన్నారు.

# బోగంపాడు సర్పంచ్,వార్డ్ సభ్యులను సన్మానించిన ప్రణవ్..

- ఇల్లందకుంట మండలంలో బోణీకొట్టిన కాంగ్రెస్ పార్టీ.
- బోగంపాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక.
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవం అయితే బీజేపీ నాయకుల అత్యుత్సాహం,సోషల్ మీడియాలో తమ పార్టీ అభ్యర్థి అంటూ తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటు.
- బీజేపీ ఉనికి లేక అవాస్తవ ప్రచారాలు చేయడం సిగ్గుచేటు..



కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 10/అక్షర న్యూస్:ఇల్లందకుంట మండల పరిధిలోని బోగంపాడు గ్రామంలో సర్పంచ్ ఏలేటి నిర్మల-రఘుపతి రెడ్డి,7గురు వార్డ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.దీంతో ఇల్లందకుంట మండలంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లో తొలి బోణీ కొట్టింది.ఈ సందర్భంగా సర్పంచ్,వార్డ్ సభ్యులను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పల్లెల్లో బలంగా ఉందని గురువారం జరిగే తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో,17న జరిగే మూడవ విడత ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ స్థానాలు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.గెలిచిన అభ్యర్థులకు గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని అన్నారు..

**కి లేకనే బీజేపీ సోషల్ మీడియాలో అవాస్తవ ప్రచారాలు..**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థినీ తాము బలపరిచామని సోషల్ మీడియా లో అవాస్తవాలు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఉనికి కోసం వారు ఎన్ని ప్రయత్నాలు చేసిన అవి ఫలించవని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.ఎన్ని అవాస్తవాలు మాట్లాడినా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బోగంపాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లోకానికి నిజమైన వెలుగు క్రీస్తే

- జీవితాలను మార్చే మార్గమే క్రైస్తవ మార్గం
- అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ కల్లూరు, డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

లోకానికి నిజమైన వెలుగు యేసుక్రీస్తేనని ఐక్య క్రిస్మస్ సంబరాలలో అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం రాత్రి పట్టణములో చంద్రుపట్ల రోడ్డు నందు లక్కినేని గ్రౌండ్ నందు ఇండిపెండెంట్ అసోసియేషన్ క్రిస్టియన్ కమిటీ మండల శాఖ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఐక్య క్రిస్మస్ వేడుకలు రెవ తేళ్ల ఎబినేజర్ అధ్యక్షతన నిర్వహించగా ఈ క్రిస్మస్ సంబరాలకు వాక్య ఉపదేశకులుగా డాక్టర్ జాన్ వెస్లీ, విశిష్ట అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సంబరాలను ఉద్దేశించి డాక్టర్ జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రిస్మస్ అంటే క్రీస్తు ప్రభువుని ఆరాధించుటని క్రిస్మస్ కు చారిత్రాత్మక ఆధారం ఉందని అన్నారు. క్రీస్తు ప్రభువు పశువుల పాకలో జన్మించిన సమయంలో పరలోకము నుండి దేవదూతల సమూహము భూమి మీదకు ఏతెంచి క్రీస్తు ప్రభువుని మహిమ పరిచిన సమయంనే మొట్టమొదట క్రిస్మస్ జరిగిందని తెలిపారు. క్రిస్మస్ అనేది సాంప్రదాయంగా చేసే పండుగ కాదని తెలిపారు. క్రీస్తు ప్రభువు నిజమైన లోకరక్షకుడని విశ్వసించి హృదయాలలో చేర్చుకున్న వారి జీవితంలో జరిగించిన ఆరాధనే క్రిస్మస్ అన్నారు. చీకటిలో ఉన్న వారిని వెలుగులోకి తీసుకువచ్చి వారి జీవితాలు మార్చే మార్గమే క్రైస్తవ మార్గము అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మార్గాన్ని అనుసరించాలని అప్పుడు వారి జీవితాల్లో వెలుగు నింపబడుతుందని అన్నారు. క్రిస్మస్ ప్రపంచవ్యాప్తంగా జరిగే పండుగని, చారిత్రాత్మకంగా చేసే పండుగని, ఇది ఆధ్యాత్మికమైన పండుగని, క్రిస్మస్ అంటే క్రీస్తు ప్రభువుని ఆరాధించే పండుగని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చలిని సైతం లెక్కచేయకుండా దైవ వర్తమానాన్ని వినడానికి వివిధ గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చిన వారందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



**ప్రేమతత్వముతో మార్పు సిద్ధిస్తుంది:**



ప్రతి ఒక్కరూ ప్రేమ తత్వముతో జీవించే జీవితాలలో ఖచ్చితమైన మార్పు సిద్ధిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయబాబు అన్నారు. క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఎదుటివారిని ప్రేమించాలని ప్రేమిస్తే మోక్షం కలుగుతుందని తెలిపారు. ఈనాడు సమాజంలో చిన్న పిల్లలను హింసించే పరిస్థితి సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ప్రేమతో మనుషుల మనసులను గెలుచుకోవాలి అన్నారు. ప్రేమే మనుషుల జీవితాల్లో మార్పు తీసుకొస్తుందని తెలియజేశారు. మతాలు వేరైనా, గ్రంథాలు వేరైనా ప్రేమతో ప్రజలలో మార్పు తీసుకురావాలని యేసు క్రీస్తు ప్రభువు ప్రేమ సమాధానము,శాంతిని కలుగజేస్తుందని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఆయన ప్రేమ తోడుగా ఉండాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ సంబరాలలో ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

**క్రీస్తు ప్రేమ దయను విడిచి పెట్టొద్దు:**

సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు క్రీస్తు ప్రేమను, దయను, శాంతి, సమాధానమును విడిచిపెట్టొద్దని అసోసియేషన్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఎనోష్ కుమార్ అన్నారు. ఐక్య క్రిస్మస్ సంబరాలలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఎఐసిసి మండల కమిటీ, క్రైస్తవ సేవకులు, గ్రామ పెద్దలు, అధికారులకు, అనాధికారులకు, క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో ప్రతి సంవత్సరం ఐక్య క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడానికి స్థలాన్ని ఇస్తున్న మాజీ జెడ్పీటిసి డాక్టర్ లక్కినేని రఘు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**క్రైస్తవులకు ఎల్లవేళలా అండగా ఉంటాం:**

క్రైస్తవ సమాజానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఎఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రదర్ బాలరాజు అన్నారు. 2025 సంవత్సరములో ఎఐసిసి ద్వారా జరిగిన కార్యక్రమాల నివేదికను చదివి నివేదించారు. ఏఐసిసి ద్వారా జరుగుతున్న నిరవధిక కార్యక్రమాల కోసం అందరూ ప్రార్థన సహాయం అందించాలని కోరారు. అన్ని విషయాల్లో ప్రోత్సాహం అందిస్తున్న ప్రియతమ నాయకులు రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సమాజం నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని సమాజానికి,ప్రజలకు, ప్రభుత్వానికి చేరవేసే విధంగా ప్రముఖ పాత్ర పోషిస్తున్న మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు కు అభినందనలు తెలిపారు. ఐక్య క్రిస్మస్ సంబరాలలో చిన్నారులతో ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చూపరులకు వారి ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ టీ నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు జల్దీ జైపాల్, ఐక్య క్రిస్మస్ నిర్వాహక కమిటీ సభ్యులు జాన్ పరంజ్యోతి, దయాకర్, సుందర్ రాజు, తిమోతి, రాజశేఖర్, జీవన్ కుమార్, మహేష్, థామస్, సమర్పన్ పాల్, దాసన్న, కెనడి రాజు, డాక్టర్ అచ్యుత రెడ్డి, జాక్ జిల్లా కమిటీ, సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల సేవకులు వేలాదిగా ప్రజలు పాల్గొన్నారు.

## కేసముద్రం మండల వివిధ గ్రామాల ఓటర్ మహాశయులందరికీ నమస్కారం

- గ్రామాలలో స్థానిక ఎన్నికలు పట్టుకొమ్మలాంటివి.

మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 10/అక్షరం న్యూస్ :-రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అనేకమైన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలనందిస్తూ ముందుకు సాగిపోతుంది. ఈ సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు దృష్టిలో పెట్టుకొని మండలంలో వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతోని గెలిపించుకుందాం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి,ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కి, ఎంపీ పోరిక బలరాం నాయక్ కి, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ కి మన కేసముద్రం మండలం నుంచి అత్యధిక సర్పంచ్లను గెలిపించుకొని కానుకగా ఇద్దాం.జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి మీ..అల్లం నాగేశ్వర్ రావు

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు-కేసముద్రం ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సాయన్న ముదిరాజ్ వర్ధంతి



కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్10/అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించి బీసీ ఎస్సీ మైనార్టీ వర్గాల నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పండగ సాయన్న ముదిరాజ్ 1860 ప్రాంతం నుండి 1900 కాలంలో అప్పటి నిజాం ప్రభుత్వ పాలనలో బడుగు బలహీన వర్గాల హక్కులను కాలరాస్తున్న నిరంకుశ పాలనను వ్యతిరేకించి జమిందారి దేశుమ్ఖులకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి పండుగ సాయన్న ముదిరాజ్ సంపన్న వర్గాలను కొల్లగొట్టి పేద వర్గాలకు పంచిన తెలంగాణ రాబిన్ హుడ్. సాయన్న ముదిరాజ్ అని వారు కొనియాడారు. అంతేకాకుండా ప్రత్యేక బీసీ సామ్రాజ్యం కోసం సామాజిక న్యాయం దిశగా పోరాటాలు చేస్తూ బీసీలసామ్రాజ నిర్మాణానికి కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చిలుకమారి శ్రీనివాస్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య, ముదిరాజ్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ కొలిపాక శంకరయ, సొల్లు బాబు, వేల్పుల రత్నం, రిటైర్డ్ హెచ్ఎం జిల్లా దాసరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తులసి లక్ష్మణమూర్తి, మైనార్టీ నాయకులు ఖలీద్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ ముక్కా రమేష్, ఇప్పకాయల సాగర్, ఉప్పు శ్రీనివాస్, కేఆర్ బిక్షపతి మంద, 25వ వార్డు సభ్యులు న్యాయవాది కామణి సమ్మయ్య, మమునూరు ప్రవీణ్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ఎర్రబోజు నారాయణ, అనగోని శ్రీనివాస్ బత్తుల మనోజ్ పివి జిల్లా సమితి సభ్యులు కుమారు, గోపి, కొలిపాక శ్రీనివాస్, మటేడ ప్రకాష్, తూం వెంకట్రెడ్డి, పాల్గొన్నారు.

## పెద్దంపల్లి గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల మధ్య పోటాపోటీ

- ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం అంటున్న అభ్యర్థులు.

కరీంనగర్ / జమ్మికుంట/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:

మండల పరిధిలోని పెద్దంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎడ్ల అఖిల - రాజు,బిఆర్.ఎస్ అభ్యర్థి ఎగిత పద్మ- కుమార్ ల మధ్యన ఎన్నికల ప్రచారం ఓరాహోరీగా సాగుతుంది, ఒక అవకాశం ఇవ్వండి అంటూ గడపగడపకు అభ్యర్థులు తమ యొక్క వాగ్దానాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచిగా పోటీ చేస్తున్న అభ్యర్థులు మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎజెండాగా, గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. గ్రామ సర్పంచిగా ఒక్కసారి అవకాశం కల్పిస్తే గ్రామంలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని ఈ పదేళ్లలో జరగని అభివృద్ధిని మన గ్రామంలో చేసి చూపిస్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ఓటరు మహాశయులకు వారి యొక్క అమూల్యమైన ఓటునువేసీ గెలిపించాలని, ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## భోగంపాడు సర్పంచ్ గా అలేటి నిర్మల ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా బీజేపీ నాయకుల ఘన సన్మానం

కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 10/అక్షరం న్యూస్: మండలంలోని భోగంపాడు గ్రామంలో సర్పంచ్ పదవికి జరిగిన ఎన్నికల్లో అలేటి నిర్మల. రఘుపతి రెడ్డి ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నిక కావడం తో బిజెపి నాయకులు సర్పంచ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఏకమై బీజేపీ బలపరిచిన ఏకగ్రీవంగా ఎన్నుకోవడం బిజెపికి ఎంతో బలం చేకూరిందని రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా బిజెపి సర్పంచులు విజయ కేతనాన్ని ఎగిరేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

**గ్రామ అభివృద్ధే లక్ష్యం..అలేటి నిర్మల దంపతులు**



సర్పంచ్గా ఎన్నికైన అలేటి నిర్మల, భర్త రఘుపతి రెడ్డి మాట్లాడుతూ "గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెడతాం. కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్ర బీజేపీ నాయకుల మార్గదర్శకతతో గ్రామ అభివృద్ధిని వేగవంతం చేస్తాము. గ్రామంలో రోడ్లు, నీటి సౌకర్యాలు, డ్రైనేజ్ వ్యవస్థ, సానిటేషన్ వంటి సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తాము," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, బిజెపి మాజీ మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, కుంట రవీందర్ రెడ్డి, జగన్ రెడ్డి, సామ జైపాల్ రెడ్డి, నర్ర భూం రెడ్డి, శీలం రవీందర్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామంలోని మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త సర్పంచ్కు అభినందనలు తెలిపారు.

## సర్పంచ్ గా గోలి లింగారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 10(అక్షరం న్యూస్)

ఇక మూడు సంవత్సరాలు ఉండేది మన ప్రభుత్వమే కాంగ్రెస్ పార్టీ నిలబెట్టిన సర్పంచ్లను ఎన్నుకుంటేనే గ్రామాలలో అన్ని పథకాలు వస్తాయని ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇప్పిస్తామని ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున నిలబెట్టిన గోలి లింగారెడ్డిని భారీ మెజార్టీతోటి గెలిపించాలని అన్నారు లింగారెడ్డిని . గెలిపిస్తేనే గ్రామం అభివృద్ధి అవుతుందని గ్రామానికి మౌలిక వసతులు క్షేమ పథకాలు రావాలంటే కాంగ్రెస్ పార్టీ. నిలబెట్టిన అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని ప్రతి గ్రామానికి అంతర్గత సిసి రోడ్లు నూతన రేషన్ కార్డులు ప్రతి ఇంటికి కరెంటు ఫ్రీ ఇస్తున్నావని రైతులకు సన్నబట్లకు 500 బోనస్ వేస్తున్నామని ప్రతి గ్రామం నుండి లింక్ రోడ్లను నిర్మాణం చేయడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చే ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి గోలి లింగారెడ్డి తో పాటు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సై నువ్వా నేనా జోరందుకున్న సర్పంచ్ అభ్యర్థి ప్రచారం



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 10(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి తీర్థాల కుమారస్వామి కి మద్దతుగా బిజెపి నాయకులు నల్ల మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలసి ప్రచారంలో పాల్గొన్నారు ప్రధాన వీధుల గుండా మహిళలతో కలిసి ర్యాలీ తీస్తూ లేడీస్ పర్స్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని అభ్యర్థిస్తున్నారు పుట్టి పెరిగిన ఊరు పై ప్రేమతో ప్రజాసేవ కోసం గ్రామ సర్పంచ్ గా తీర్థాల కుమారస్వామి సేవ చేయుటకై సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని, ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## అభివృద్ధి ధ్యేయం ప్రజల సేవే నా లక్ష్యం

- **భుక్య సౌందర్య...**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ /10 (అక్షరంన్యూస్)

మండల పరిధిలోని మల్సూర తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బుక్య సౌందర్య మీడియాతో మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి ఆశీర్వదించాలని, గ్రామ ప్రధాన అభివృద్ధి లక్షయంగా ముందుకు రాబోతున్నానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రతి సమస్యను తీర్చే విధంగా ముందు ఉంటానని గ్రామ ప్రజలు ఎవరూ కూడా ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి భర్త శంకర్ నాయక్, గుగులోత్ జవహర్ బలామత్ కోఆర్డినేటర్ బాలు, తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్

# పార్టీ అభ్యర్థి ధరావత్ అనురాధ ఏకగ్రీవం..

- **మల్లి బాబు యాదవ్.**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్/ 10 వైరా (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

వర్గాల కతీతంగా గ్రామపంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అందరూ ఏకతాటిపైకి వచ్చి ఏకగ్రీవంగా చేసుకుంటున్నారు. ఈ క్రమంలో కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ధరావత్ అనురాధ ను గెలిపించడానికి నామినేషన్ల తదనంతరం జరిగిన పరిణామ క్రమంలో రెబల్స్ భానోత్ నరసింహ నాయక్ దారావతులాలు, వార్డు మెంబర్లను ను ఏకతాటిపైకి తీసుకువచ్చి పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ అనురాధ ను ఏకగ్రీవం చేసుకున్నారు . కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు సర్పంచ్ అభ్యర్థులు 48 వార్డు సభ్యులు బరిలో ఉండటంతో అయోమయం నెలకొన్నది జిల్లా కాంగ్రెస్ నాయకులు కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మద్దినేని రమేష్ బాబు తదితరులు కృషి చేశారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి రెబల్ గా నామినేషన్ వేసిన నరసింహ నాయక్ ను ఒప్పించడం జరిగిందని, 12 వార్డులలో కూడా ఒక అభ్యర్థి



మాత్రమే ఉండేటట్లుగా చేయడం జరిగిందని, పార్టీ గీత దాటితే ఎవరికైనా క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ ఒక కుటుంబం లాంటిదని, కుటుంబంలో చిన్న సమస్యలు వస్తేనే పరిష్కరించుకోలేమని, అలాంటిది ఒక జాతీయ పార్టీలో గ్రామస్థాయిలో పరిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందని హర్షం ప్రకటించారు. గ్రామం అంతా ఏకత్రాటిపైకి రావడం ప్రత్యర్థి బలహీనమైన అభ్యర్థి కావడం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చింది. సమావేశం అనంతరం జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అని ముక్తకంఠంతో నినదించారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, ధనియాకుల మాధవరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు తోటకూరి భద్రయ్య, ధరావత్ లాలు, దొడ్డ పరమేష్, చల్ల స్వాతి, మేకల మల్లికార్జునరావు, బోడ శ్రీను,గుగులోత్ బావ్ సింగ్,బానోత్ స్వర్ణకుమారి, కొమ్మినేని శ్రీనివాసరావు, షేక్ రబ్బానీ పాషా మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, షేక్ మీరంబి బాదావత్ రాజి, భూక్యా అరుణ, బానోత్ రామచంద్రు, మరియు తదితర ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి చేస్తా ఆదరించండి..



- కత్తెర గుర్తుకు ఓటెయ్యండి...

- **కాంగ్రెస్ పథకాలతో గెలుపు సునాయాసనం, పోట్రు స్వప్న..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ డిసెంబర్ / 10 (అక్షరంన్యూస్)

గ్రామాన్ని అభివృద్ధి చేస్తా ఆదరించమని

పాత మిట్టపల్లి మాజీ సర్పంచ్ పోట్రు శరత్ కుమార్ భార్య పోట్రు స్వప్న గ్రామ ప్రజలను కోరారు, నా కుటుంబానికి పాత మిట్టపల్లి గ్రామానికి విడదీయరాని బంధం ఉందని, నా భర్త చేసిన పనులే నా గెలుపుకు నాంది అని తెలియజేశారు. మరొకసారి ఈ గ్రామానికి సేవ చేసే అవకాశం నాకు దొరికిందని గ్రామ ప్రజలు మరొకసారి నాకు అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి పదంలోకి తీసుకొస్తానని, మాపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు గత 30 సంవత్సరాల నుండి గ్రామపంచాయతీకి మాకు విడదీయరాని బంధం ఉంది అంటూ నా భర్త అయినా శరత్ బాబు గ్రామంలో సుమారుగా రెండు కోట్ల విలువైన రూపాయల సిసి రోడ్లను, 30 ఇందిరమ్మ ఇండ్లను తీసుకొచ్చిన ఘనత ఉందని, గ్రామ ప్రజలు దీవెనలతో కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని తెలియజేశారు.



## గ్రామ అభివృద్ధి,సంక్షేమమే నా ధ్యేయం...

- **గ్రామ ప్రజల మద్దతుతో గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకొస్తా, దీవెల వెంకటేశ్వర్లు...**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

కొత్త వెంకటగిరి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ బరిలో ఉన్నానని గత 35 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో సరైన సేవలు అందించానని ఆ సేవలే నాకు ఈరోజు అభ్యర్థి అవకాశం వచ్చిందని తెలియజేశారు. గ్రామంలో సుమారుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను 20 లక్షల రూపాయలు నా ద్వారా ప్రజలకు అందించానని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమై ఆశీస్సులతో గ్రామాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తానని, కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర సంవత్సరాల కాలవ్యవధిలోని సుమారుగా ఇల్లు 20 ఇల్లులు గ్రామాన్ని తీసుకొచ్చానని మీరు వేసే ప్రతి ఓటు కూడా మన గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకొస్తాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం...

- **రామచంద్రపురం సర్పంచ్ అభ్యర్థి తోటరామారావు...**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన తోట రామారావు సర్పంచ్ అభ్యర్థిగా ఉంగరం గుర్తుపై పోటీ చేస్తున్నారు, సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మాట్లాడుతూ గత 10 టిఆర్ఎస్ పరిపాలనలో గ్రామం అభివృద్ధి నోచుకోలేదని, కేవలం గత నాయకులు జేబులు మాత్రమే నింపుకున్నారని, ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత గ్రామంలోని పరిపాలన పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేద ప్రజలకు చేరుతున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి బాటలు వేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సర్పంచ్ పోటీలో ఆర్యవైశ్యులు




ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 10(అక్షరం న్యూస్)

సర్పంచి పదవి కి పోటీపడుతున్న ఇద్దరు ఆర్యవైశ్యులు స్థానిక వివరాలకు వెళ్తే సాదరణ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో. సర్పంచ్ అభ్యర్థిగా గంగిశెట్టి ప్రభాకర్ పోటీలో నిలిచారు అదేవిధంగా ఓదెల మేజర్ గ్రామపంచాయతీలు ఎల్లంకి శశి మూర్తి సర్పంచి బరిలో నిలబడి ప్రచారం జోరుగా సాగిస్తున్నారు ఎన్నో ఏళ్ల నుండి కనబడని పోటీ ఆర్యవైశ్యులు ఎందుకు ఇంత ఉత్సాహం కనబడిందని పలువురు చర్చించుకుంటున్నారు ఈ సందర్భంగా నాంసాని పల్లి గ్రామ సర్పంచ్ గా బరిలో ఉన్న గంగిశెట్టి ప్రభాకర్ గత కొన్ని నీళ్లు గా గ్రామంలో అనేక సేవలు చేస్తూ ఏ ఒక్కరికి ఆపద వచ్చిన స్థానిక ప్రభుత్వం కార్యాలయంలో ఎలాంటి సమస్య ఉన్న తన ముందుండి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకునే వాడని అదే విధంగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల ఆధారాభిమానాలను పొంది అవకాశం రావడంతో సర్పంచికి పోటీ చేస్తున్నట్లు పలువురు చెప్తున్నారు అదేవిధంగా ఓదెల మేజర్ గ్రామపంచాయతీలో కిరాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న శేషమూర్తి గత కొన్ని సంవత్సరాలుగా అనేక తీర్థయాత్రలు చేసి గొప్ప గొప్ప దేవాలయాలను దర్శించుకున్న చరిత్ర శేషమూర్తికు ఉన్నది అంతేకాకుండా గ్రామంలో ఏదన్న అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్న తమ ద్వారానే అయితదనే గట్టి నమ్మకంతో గ్రామంలో కొంత సేవా భావంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ తనకు వీలైన సమస్యలను పరిష్కరించుకుంటూ ప్రజలకు దగ్గర అయ్యాడని ప్రజలు చర్చించుకుంటున్నారు వీరిరువురు ఆర్యవైశ్యులు సర్పంచ్ పదవి కి పోటీ పడడం చూసిన మండలంలోని అనేక గ్రామాలలో ఉన్న కొంతమంది ఆర్యవైశ్యులు అవకాశం అనుకూలిస్తే మేము కూడా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేస్తామని అనుకుంటున్నట్టు చర్చ జోరుగా సాగుతుంది ఇద్దరు ఆర్యవైశ్యుల పోరాటం ఫలిస్తుందా సర్పంచి పదవి వరిస్తుందా వేసి చూడాల్సి ఉంది!

## ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్ రాఖీ ఎంపిక క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థి కేలోతు హరీష్

మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 10/అక్షరం న్యూస్ :-



గత నెల 24వ తేదీన వరంగల్లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నందు జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ 14 ఇయర్స్ హాకీ ఎంపిక క్రీడలలో అత్యంత ప్రతిభ కనబరిచిన,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ విద్యార్థి కేలోత్ హరీష్,ఈనెల 11 నుండి 13 వరకు మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి లో జరిగే రాష్ట్రస్థాయి హాకీ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, కొమ్ము రాజేందర్ తెలిపారు. ఎంపికైన హరీష్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంధిల రాజు మరియు ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య, సురేష్, జి శ్రీనివాస్, విజయ్ చందర్, నరసింహారెడ్డి, భద్ర సింగ్, కుమారస్వామి జి శ్రీనివాస్,కృష్ణవేణి,శ్రీవిద్య జ్యోతి, మరియు సీనియర్ క్రీడాకారులు ప్రవీ మరియు సీనియర్ క్రీడాకారులు ప్రవీణ్, అఖిల్, సందీప్ చరణ్, విష్ణు తదితరులు అభినందించారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 10/అక్షరం న్యూస్ :-

కేసముద్రం మండల 26 గ్రామపంచాయతీల లో జరుగు స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడ్డ అభ్యర్థులకు మనమందరం వెన్నుదన్నుగా నిలిచి వారికి ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాం ఎందుకంటే బి ఆర్ఎస్ పార్టీ ద్వారానే తెలంగాణ రాష్ట్ర సాధన జరిగింది తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి ఎదిగింది తెలంగాణ రాష్ట్రం ఎడారిగా మారే క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాలను పెంచిన ప్రభుత్వం బి ఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పూడిక తీసి పున్నర్ ఉద్ధరించిన ఘనత కేసిఆర్ దే.కేసీఆర్ నాయకత్వన్న సమగ్ర తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరిగింది రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ప్రభుత్వం కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే కెసిఆర్ నాయకత్వన తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లా సమీకృత సమీకృత కలెక్టర్ కార్యాలయాలు దీనికి నిదర్శనం రైతుల సంక్షేమం రైతుబంధు నిదర్శనం రైతు ఆత్మహత్యలకు రైతు భీమాని దర్శనం అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచి ప్రపంచాన్నే అబ్బురపరిచిన మన కేసీఆర్ జాతీయ పార్టీలు చేయని సేవలు కేవలం ప్రాంతీయ పార్టీగా బీఆర్ఎస్ పార్టీగా అన్ని సంక్షేమాలు అమలుపరిచి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన ప్రభుత్వం ప్రజలు ఇప్పటికైనా మేల్కొని ఎవరైతే ప్రజా సంక్షేమం ప్రజా శ్రేయస్సు కోరిన వారిని మాత్రమే స్థానిక ఎన్నికలలో గెలిపించాలని ప్రజాసేవ బాధ్యతలు వారికి అప్పుజెప్పాలని కోరుతున్నాం

ఏదో మాకు అధికారం ఉంది మాకు ఓటేయండి అని లిల్లీపుట్ పార్టీ వాళ్లు చెప్తారు కానీ వారికి ఓటు వేస్తే మనకు మనం మోసం చేసుకున్నట్టేమండల పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మొదటి విడత పంచాయతీ ఎన్నికల జరిగే మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



మంథని ప్రతినిధి, డిసెంబర్-10 అక్షరం న్యూస్,బీ

పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.బుధవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి మొదటి విడత పోలింగ్ జరిగే మంథని, ముత్తారం, రామగిరి, కమానపూర్, కాల్వ శ్రీరాంపూర్, మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించ కూడదని,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు.ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏసిపి రమేష్, జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవోలు గంగయ్య,సురేష్ ,ఎంపీడీవో లు, ఎం.పి.ఓ.లు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ ర్యాలీకి అనుమతి లేదు

- ప్రశాంతత వాతావరణం లో ఎన్నికలు జరగాలి.
- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరిష్



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 10/అక్షరం న్యూస్ :-కేసముద్రం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ సందర్శించారు. రేపటి ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లను పరిశీలించి, అధికారులు సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 సెక్షన్ బి ఎన్ ఎస్ ఎస్ అమల్లో ఉంటుందని, 100 నుండి 200 మీటర్ల పరిధిలో ప్రత్యేక నిబంధనలు ఉండటంతో ప్రజలు అనవసరంగా గుమిగూడకూడదని తెలిపారు.పోలింగ్ కేంద్రాల లోపల సెల్ఫోన్లు, వాటర్ బాటిల్లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు వంటి వస్తువులకు అనుమతి ఉండదని స్పష్టంచేశారు. క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలని ఓటర్లను కోరారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మాత్రమే కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని, ఓటర్లు తప్పనిసరిగా తమ ఐడి కార్డులు తీసుకురావాలని సూచించారు.సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రచారం ముగిసిన నేపథ్యంలో బయట వ్యక్తులు గ్రామాల్లో ఉండకూడదని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు గమనించిన వెంటనే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. గొడవలు, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎన్నికల తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని అన్నారు. ప్రజల్లో భరోసా కల్పిస్తు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తికావడానికి పోలీసులు కఠినంగా విధులను నిర్వర్తిస్తున్నారని ఎస్పీ తెలిపారు



# నగరపాలక సంస్థలో నీటి సరఫరా నిర్వహణపై అధికారులకు అవగాహన

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్



నగర పాలక సంస్థ నీటి సరఫరా నిర్వహణ పై నగర పాలక సంస్థ వార్డు అధికారులకు శారదా నగర్ ఉపరితల జలాశయ ఆవరణలో బుధవారం అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో పని చేసే వార్డు అధికారులకు ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి నగర పాలక సంస్థ నీటి సరఫరా నిర్వహణ పై అవగాహన కల్పించవల్సిందిగా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నగరంలో రక్షిత మంచినీటి సరఫరా చేస్తున్న తీరును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి. రామన్ వారికి వివరించారు. నగరంలోని 13 ఉపరితల జలశయాల ద్వారా సుమారు 40, 500 నల్లా కనెక్షన్స్ కు నీటి సరఫరా జరుగుతుందని చెప్పారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి మిషన్ భగీరథ ద్వారా మొర్మ్మార్ పంప్ హౌజ్ , అక్కడి నుండి బి పవర్ హౌజ్ గ్రౌండ్ లెవెల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు ఆ తర్వాత గ్రావిటీ ద్వారా నగరంలోని ఎలివేటెడ్ లెవెల్ సర్వీస్ రిజర్వాయర్ లకు రక్షిత మంచినీరు సరఫరా అవుతున్న తీరును వివరించారు . నీటి శుద్దత ను పరీక్షించడానికి క్లోరిన్ టెస్ట్ చేయడంపై అవగాహన కల్పించారు . అమృత్ మిత్ర పథకం ద్వారా స్వశక్తి మహిళలకు కూడా క్లోరిన్ టెస్ట్ పై అవగాహన కల్పించి వారి సహకారంతో టెయిల్ ఎండ్ పాయింట్ లలో కూడా నీటి శుద్దతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే లీకేజీ మరమ్మత్తులను కూడా స్వశక్తి మహిళా సంఘాల ద్వారా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తమ రోజు వారీ కార్యకలాపాల్లో భాగంగా నీటి సరఫరా తీరును కూడా వార్డు అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ ఏమైనా సమస్యలు గుర్తిస్తే సంబందిత లైన్ మెన్ తో పాటు ఇంజనీరింగ్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సంధర్భంగా నగర పాలక సంస్థ సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , నీటి సరఫరా సూపర్ వైజర్ శశి కుమార్ , వార్డు అధికారులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609